VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత ఐదు సంవత్సరాల నుండి నిరంతరాయంగా వెలువడుతున్న 'విభారె' తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ లోని అన్ని జిల్లా కేంద్రాలో
బ్యూరోలు మరియు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
కర్నూలు జిల్లాలోని అన్ని నియోజకవర్గ మరియు మండలాల వారీగా విలేఖరులు కావలెను
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్,
8143193697, 9440232308

www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం | స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము | ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 30-04-2023 సంపుటి : 04 సంచిక : 212 పేజీలు : 4 వెల : రూ 3-00

## కాంగ్రెస్ నన్ను 91 సార్లు తిట్టింది..
# ప్రతి సారి ఆ పార్టీ ఖతమైంది: మోదీ



బెంగళూరు: కాంగ్రెస్ తనను పదే పదే తిడుతోందని ధ్వజమెత్తారు ప్రధాని నరేంద్ర మోదీ. ఇప్పటికే ఆ పార్టీ నేతలు 91 సార్లు తన గురించి అభ్యంతరకరంగా మాట్లాడారని పేర్కొన్నారు.కానీ తాను అవేం పట్టించుకోనని, ప్రజల కోసం మంచి పనులు చేసుకుంటూ ముందుకు సాగుతానని పేర్కొన్నారు. అలాగే తనను తిట్టిన ప్రతిసారి కాంగ్రెస్ ఘోర పరాభవం చవిచూస్తోందని మోదీ సెటైర్లు వేశారు.కర్ణాటక బీదర్ జిల్లా హుమ్నాబాద్‌లో బీజేపీ నిర్వహించిన ఎన్నికల ర్యాలీకి హాజరయ్యారు మోదీ. ప్రధాని మోదీ విష సర్పం, తాకితే ఖతం అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గే చేసిన వివర్శలకు ఈ సందర్భంగా కౌంటర్ ఇచ్చారు. తనను తిట్టినప్పుడల్లా ప్రజలు కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడిస్తున్నారని పేర్కొన్నారు. బీజేపీని మరోసారి గెలిపించాలని, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.కాగా.. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు మే 10న ఒకే విడతలో జరగనున్నాయి. మే 13న కౌంటింగ్, ఫలితాలు ప్రకటిస్తారు. మొత్తం 224 అసెంబ్లీ స్థానాలున్నాయి. మెజార్టీకి 113 సీట్లు అవసరం.

# వచ్చే నెలలోనే నష్ట పరిహారం - సీఎం జగన్

విజయవాడ గన్నవరం ఎయిర్ పోర్ట్ నిర్వాసితులకు పరిహారం చెల్లించేందుకు సీఎం జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వచ్చే నెలలోనే 44 కోట్లు క్లియర్ చేస్తానని హామీ ఇచ్చారు. సుమారు ఏడేళ్లుగా పరిహారం కోసం ఫైట్ చేస్తున్న వారికి ముఖ్యమంత్రి నిర్ణయం ఊరట కలిగిస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత గన్నవరం ఎయిర్ పోర్ట్ అంతర్జాతీయ విమానాశ్రయంగా మారింది. రన్ వే విస్తరణ కోసం 2016 లో అప్పటి టీడీపీ ప్రభుత్వం భూములను సేకరించింది. ఎయిర్‌పోర్ట్ చుట్టుపక్కల 5 గ్రామాలకు చెందిన 662 మంది రైతులు సుమారు 800 ఎకరాల భూములు ప్రభుత్వానికి అప్పగించారు. కొంతమంది భూములతో పాటు ఇళ్లు కూడా కోల్పోయారు. అప్పట్లో ఎమ్మెల్యే గా వంశీ హామీ ఇవ్వడంతో భూములను ప్రభుత్వానికి అప్పగించారు. అయితే ఏడేళ్లయినా ఇప్పటికీ పరిహారం అందక పోవడంతో ధర్నాలు చేయడంతో పాటు కొంతమంది కోర్టును కూడా ఆశ్రయించారు..ఇదే అంశంపై గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్ ను కలిశారు..వాస్తవంగా గత ప్రభుత్వం లోనే పరిహారం అందించాల్సి ఉందని..కానీ పట్టించుకోలేదని సీఎం జగన్ కు వివరించారు వంశీ?నిర్వాసితులకు అన్నివిధాలుగా అండగా ఉంటామని సీఎం జగన్ హామీ ఇచ్చినట్లు తెలిసింది..వచ్చే నెలలోనే పరిహారం కింద 44 కోట్లు చెల్లిద్దామని



వంశీకి హామీ ఇచ్చారు జగన్..ఇప్పటికే నిర్వాసితుల వివరాలు, అందించాల్సిన పరిహారం పై లెక్కలు సిద్ధం చేశారు అధికారులు. దీనికి అనుగుణంగా నిధులు విడుదల చేసేందుకు సీఎం జగన్ పూర్తి హామీ ఇచ్చినట్లు తెలిసింది. 2016లో చంద్రబాబు ప్రభుత్వం నిర్వాసితులకు పరిహారం ఇవ్వకుండానే ఖాళీ చేయించిందట. ఇప్పుడు వారికి వచ్చే నెల్లోనే నష్ట పరిహారం అందజేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

# జగన్‌ను సాగనంపకుంటే రాష్ట్రం అధోగతే

కృష్ణా జలాలను కెసిఆర్‌కు తాకట్టు పెట్టారు
ఆర్థిక నేరగాడిని శిక్షించకుంటే ప్రజలకు నష్టం
మాజీమంత్రి, టిడిపి నేత దేవినేని ఉమ



అమరావ,ఏప్రిల్29( : జగనాసురుడు పది తలల రావణుడని...దరిద్ర పాదం అడుగుపెట్టిన దగ్గర్నుంచి వ్యవసాయం క్లోజ్ అయిందని సీఎం జగన్ ను ఉద్దేశించి టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమమహేశ్వరరావు విమర్శలు చేశారు. వ్యాసయం పడకేసిందని,పోలవరం మట్టికొట్టుకు పోయిందని అన్నారు. ఆయనకు దోచుకోవడం తప్ప ప్రజలు వారి బాధలు పట్టవన్నారు. శనివారం ఆయన అమరావతిలో మిడియాతో మాట్లాడుతూ ఆర్థిక నేరగాడిని శిక్షించకుంటే సమాజానికి నష్టమని అన్నారు. ఇరిగేషన్రంగాన్ని పూర్తిగా నేలమట్టం చేసేశారని, తెలంగాణ సీఎం కేసీఆర్ నుంచి రూ. వెయ్యి కోట్లు తెచ్చుకుని.. కృష్ణా నదిలో సగం వాటాను తాకట్టు పెట్టారని ఆరోపించారు. సీఎం జగన్ ఉద్దేశ్యపూర్వకంగానే కృష్ణా, గోదావరి, వంశధార, నాగావళి నదులను పక్క రాష్ట్రాలకు తాకట్టు పెడుతు న్నారని దేవినేని ఉమ విమర్శించారు. గాలేరు నగరి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని గాలికి వదిలేశారని.. ముఖ్యమంత్రికి బాబాయ్ హత్య కేసు.. కోడికత్తి కేసులు వెంటాడుతున్నాయన్నారు. 'ఇప్పుడేదో జగనన్నకు చెబుదాం.. అంట.. ఈ నాలుగేళ్లు చెప్పలేదా..? జగన్ వినలేదా..?.. సూపర్ స్టార్ రజనీకాంత్‌నే విమర్శించారంటే వాళ్ల పరిస్థితేంటో చూడండి' అంటూ దేవినేని ఉమమహేశ్వరరావు వ్యాఖ్యానించారు.

# 'సీఎం జగన్‌పై ప్రజలకు ఉన్న నమ్మకానికి ఇదే నిదర్శనం'



తాడేపల్లి: ఏపీలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ద్వారా ప్రతీ కుటుంబాన్ని కలిసినట్టు వైఎస్సార్‌సీపీ నేతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో కోటి లక్షల కుటుంబాలను కలుసుకున్నామని స్పష్టం చేశారుఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాలనను సమర్థిస్తూ కోటి 10లక్షల మిస్ట్ కాల్స్ వచ్చాయి. 80శాతం మంది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి మద్దతు తెలిపారు. ప్రజలంతా జగన్‌కు జేజేలు పలుకుతున్నారు. చంద్రబాబు సంస్కారహీనంగా మాట్లాడుతున్నారు. పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా పథకాలు అందిస్తున్నాం. రజనీకాంత్‌కు ఏపీ రాజకీయాల గురించి ఏం తెలుసు?. ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదవడం సినిమా వాళ్లకు అలవాటే. చంద్రబాబు విజన్ అనేది కల్పిత కథ. ఎన్నికల సమయంలోనే చంద్రబాబుకు ఎన్టీఆర్ గుర్తొస్తారు.మల్లాది విష్ణు మాట్లాడుతూ.. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి 80శాతం ప్రజల మద్దతు ఉంది. డీబీటీ ద్వారా నేరుగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి. 99శాతం హామీలు అమలు చేశాం కాబట్టే మమ్మల్ని నమ్ముతున్నారు.ఎంపీ అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ.. విజన్ ఉన్న నాయకుడు సీఎం జగన్. మెగా పీపుల్స్ సర్వేలో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కోటి 45 లక్షల కుటుంబాలకు కోటి 10లక్షల మిస్డ్ కాల్స్ వచ్చాయి. సీఎం జగన్‌పై ప్రజలకు ఉన్న నమ్మకానికి ఇదే నిదర్శనం.దేవినేని అవినాష్ మాట్లాడుతూ.. ప్రజలంతా సీఎం జగన్ పాలనపై హర్షం వ్యక్తం చేశారు. ప్రజా మద్దతు పుస్తకంలో తమ అభిప్రాయాలను వెల్లడించారు. చంద్రబాబులా గాలిలో లెక్కలు చెప్పడం లేదు.వెల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజలంతా జగన్ననే మా భవిష్యత్ అంటున్నారు. చంద్రబాబు కనీసం సర్వే ఆలోచన కూడా చేయలేదు. కుల, మత, రాజకీయాలకతీతంగా సీఎం జగన్ పాలన చేస్తున్నారు.

# ఏపీలో పిడుగులతో భారీ వర్షాలు..

ఉరుములు, మెరుపులు పడే అవకాశం.. 4 రోజులు జాగ్రత్త!



మాల్దీవుల నుంచి మధ్య మహారాష్ట్ర వరకు, కర్ణాటక మీదుగా ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. అలాగే సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఆవర్తనం ఏర్పడింది.దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రానున్న నాలుగు రోజులు పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. అటు కొన్ని జిల్లాల్లోని అక్కడక్కడ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని పేర్కొంది. చెట్ల కింద నిలబదవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు అధికారులు. రైతులు కూడా వ్యవసాయ పనుల్లో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు ద్రోణీ ప్రభావంతో రాష్ట్రంలో కాస్త ఉష్ణోగ్రతలు తగ్గుతాయన్నారు అధికారులు. మరోవైపు శనివారం ఉత్తరాంధ్ర, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది.అనంతపురం, సత్యసాయి, కర్నూలు జిల్లాల్లో శనివారం, ఆదివారం తెల్లవారు జామున మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. అటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో శనివారం సాయంత్రం.. కొన్ని ప్రాంతాల్లో ప్రధానంగా అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో చెదురుమదురు వర్షాలు కురవనున్నాయి. ఇక విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో వర్షాలు కురిసే అవకాశం లేదని పేర్కొంది వాతావరణ శాఖ.

# స్థూల జాతీయ వృద్ధి రేటులో దేశంలోనే ఏపీ అగ్రగామి



విజయవాడ: రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కళ్ళకు కనపడకుండా అడ్డుపడే దురదృష్ట ప్రయత్నాలను సమర్థవంతంగా తిప్పి కొట్టాలని ఆంధ్రప్రదేశ్ సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు పిలుపునిచ్చారు.జర్నలిస్టు ఆంగ్ల మాస పత్రిక సంపాదకులు వీవీఆర్ కృష్ణం రాజు రూపొందించిన 'దేశ ప్రగతిలో ఆంధ్రప్రదేశ్ పాత్ర' సర్వే నివేదిక విడుదల సందర్భంగా స్థానిక సీఆర్ మీడియా అకాడమీ కార్యాలయం ఏర్పాటైన సదస్సుకు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని కొన్ని రాజకీయ పక్షాలు, పత్రికలు తమ రాజకీయ, పత్రికా ప్రాయప్రయోజనాలను మాత్రమే దృష్టిలో ఉంచుకుని ప్రజల కళ్ళకు గంతలు కట్టే ప్రయత్నం చేస్తూన్నారని అన్నారు.అయితే, ప్రజల మనోభావాలతో పాటు రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటుందన్న సంగతిని ఈ వర్గాలు పూర్తిగా పక్కన పెట్టేయడం విచారించ దగ్గ అంశమని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు సందర్భాల్లో వెలువరించిన అధికారిక సమాచారం సేకరించి, దాన్ని ఒక క్రమ పద్ధతిలో ఉంచి ఆంధ్ర ప్రదేశ్ వృద్ధి రేటును కళ్లముందుంచే ప్రయంత్నం చేసిన వీవీఆర్ కృష్ణంరాజు అభినందనీయులని అన్నారు. రాష్ట్రంలో కోవిడ్ పరిస్థితుల్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నామంటే 6 వేలపై చిలుకు ఆసుపత్రులు, 86 వేల ఆసుపత్రి పడకలు ప్రభుత్వ రంగంలోనే ఉండడం కారణమన్నారు.వీవీఆర్ కృష్ణం రాజు మాట్లాడుతూ.. తాము సమీకరించిన గణాంకాలన్నీ నీతి ఆయోగ్, భారతీయ రిజర్వు బ్యాంక్, వివిధ రాష్ట్రాలు విడుదలచేసిన సామాజిక ఆర్థిక సర్వేల నుంచి సేకరించినవే అన్నారు. వాస్తవాలను ప్రజలకు వివరించాలనే తలంపుతోనే ఈ నివేదిక రూపొందించామని, ఇందులో ప్రత్యేకించి మరే ఉద్దేశ్యం లేదని వివరించారు. స్థూల జాతీయ వృద్ధి రేటు 16.25 శాతంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఉందని పేర్కొన్నారు. పారిశ్రామిక రంగంలో 25. 58 శాతం, వృద్ధి రేటు ఉందన్నారు. 2020-21 సంవత్సరంలో రాష్ట్రంలో 16,924 పరిశ్రమలున్నాయని ఆయన పేర్కొన్నారు.

# ఏపీలో పలువురు ఐఏఎస్‌ల బదిలీలు..

అమరావతి: ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. బీసీ సంక్షేమ శాఖ స్పెషల్ సీఎస్‌గా అనంతరాము బాధ్యతలు నిర్వహించనున్నారు.సాంఘిక సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా జి.జయలక్ష్మి, ఎక్సైజ్ శాఖ స్పెషల్ సీఎస్‌గా రజత్ భార్గవ బదిలీ అయ్యారు. పర్యాటక, సంస్కృతికశాఖ అదనపు బాధ్యతలు కూడా రజత్ భార్గవకు అప్పగించారు.స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ బాధ్యతలను సీఎస్ పర్యవేక్షించనున్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఇంతియాజ్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు.

# సీఎం జగన్ పాలనలో లబ్ధిదారుడి ఇంటివద్దకే సంక్షేమం

గుంటూరు: సీఎం జగన్ పాలనలో లబ్ధిదారుడి ఇంటివద్దకే సంక్షేమం చేరుతోందని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా పథకాలు అందుతున్నాయని తెలిపారు.మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 98 శాతం నెరవేర్చినట్లు స్పష్టం చేశారు. ఎన్నికల్లో హామీ ఇవ్వని పథకాలను కూడా అమలు చేస్తున్నామన్నారు.జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లామని అంబటి చెప్పారు. గడపగడపకు వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి అద్భుత స్పందన వచ్చిందని తెలిపారు.



# సంపాదకీయం

ఆదివారం 30-04-2023

## అన్నీ మంచి శుకునాలే...

ఈ ఏడాది కూడా సాధారణ వర్షపాతమని భారత వాతావరణ విభాగం (ఐఎండి) తాజాగా తెలియజేసిన సమాచారం అమిత ఆనంద దాయకమైనది. సాధారణం కంటే తక్కువ వర్షపాతం, కరువు పొంచి వున్నాయని ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ భయపెట్టిన తర్వాత కొద్ది వ్యవధిలోనే ఐఎండి వెల్లడించిన సమాచారం ఎంతో ఊరట కలిగించింది. వ్యవసాయంలో ఆర్థిక మూలాలున్న భారత దేశంలో వర్షపాతానికి విశేషమైన ప్రాధాన్యమున్నది. అత్యధిక జనాభా (70%) ఇంకా గ్రామాల్లోనే నివసిస్తున్నారు. వారి ప్రధాన జీవనోపాధులు వ్యవసాయం, పాడి పరిశ్రమ, కుల వృత్తులే. ఇవి మూడు ఒకదానిపై ఒకటి ఆధారపడి వుంటాయి. వర్షాలు బాగా పడితే గాని పంటలు పండవు. అవి విశేషంగా పండితే గాని గ్రామీణ ప్రజలు సుఖంగా జీవించజాలరు. వర్షాలు ముఖం చాటేస్తే వలసలు పెరిగి బతుకులు దుర్భరమవుతాయిపట్టణాలు, నగరాల మీద భారం పెరుగుతుంది. ఈ ఏడాది వర్షపాతం ప్రభావం వచ్చే ఏడాదిలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల మీద కూడా వుంటుంది. ప్రజలు సుఖంగా వుంటే ఓటింగ్ శాతం కూడా బాగుంటుంది. అందుచేత ఐఎండి సాధారణ వర్షపాత జోస్యం ఎంతో ఊరట కలిగించింది. 2023 తొలకరిలో సాధారణం కంటే తక్కువ వర్షపాతానికి 40%, సాధారణానికి 25%, వర్షాభావానికి, కరవుకు 20% అవకాశాలున్నాయని స్కైమెట్ జోస్యం చెప్పింది. కాని వచ్చే జూన్ 1 నాటికి కేరళను తాకగల వాయువ్య రుతుపవనాల వల్ల అప్పటి నుంచి సెప్టెంబర్ వరకు సాగే తొలకరిలో సాధారణ వర్షపాతం తథ్యమని ఐఎండి పేర్కొన్నది. అంటే 96% వర్షపాతం వుంటుందని జోస్యం చెప్పింది. ఇది 5% అటు ఇటుగా వుండొచ్చని వివరించింది. తక్కువ తక్కువగా 83.5 సెం.మీ వర్షపాతం తథ్యమని తెలియజేసింది.నాలుగేళ్ళుగా తొలకరి వానలు సంతృప్తికరంగానే వుంటున్నాయి. అత్యధికంగా నీటిని పీల్చివేసే వరి వంటి పంటలు విస్తారంగా పండుతూ వుండడానికి ఇదే కారణం. సాధారణ వర్షపాతం వల్ల సాధారణ ప్రజానీకం పొట్ట పోషించుకోడానికి ఎటువంటి కొరత వుండదు. తయారీ రంగం దారుణంగా దెబ్బతినిపోయింది. ప్రధాని మోడీ ఆర్భాట అట్టహాసంగా తెర లేపిన మేకిన్ ఇండియా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టున్నది. ఎగుమతులు తగ్గిపోయి పాలను సైతం దిగుమతి చేసుకోక తప్పని దుస్థితి తలెత్తింది. 2022-23లో పాడి ఉత్పత్తి ఆశించినంతగా లేకపోడం వల్ల వెన్న, నెయ్యి వంటి పాడి ఉత్పత్తులను దిగుమతి చేసుకోవలసి రావచ్చునని కేంద్రమే తెలియజేసింది. అందుచేత ఈ ఏడాది కూడా సాధారణ వర్షపాతం కురిస్తే దేశం అనేక ఇక్కట్ల నుండి బయపడే అవకాశాలు పెరుగుతాయి. రుజువైన అనేక శాస్త్రీయ పద్ధతుల్లో వాతావరణ పరిస్థితులను పసిగట్టి నిఖార్సయిన జోస్యాలు చెబుతుందనే పేరు గడించుకొన్న ఐఎండి ఈ వేసవి తుది దశకు చేరుకొనే వచ్చే మే నెల ఆఖరి వారంలో వర్షపాతంపై తాజా జోస్యం చెబుతుంది.భారత దేశంలో అత్యంత తక్కువ వర్షపాతం (936.4 మి.మీ.) 2002లో రికార్డు అయింది. అంతకు ముందు 1905లో, 1965లో, 1972లో, ఆ తర్వాత 2009లో అతి తక్కువ వర్షపాతం నమోదైంది. 1917లో అత్యధికంగా 1098.4 మి.మీ వర్షం నమోదైంది. 1961లో అత్యధికంగా 1053.7, 1988లో 1053.5 మి.మీ. వర్షపాతం రికార్డయింది. ఈ ఏడాది ఎల్‌నినో కారణంగా తక్కువ వర్షపాతమో, కరువు పరిస్థితిలో సంభవించవచ్చని స్కైమెట్ చెప్పగా, ఎల్‌నినో పరిస్థితులున్నప్పటికీ 2023లో సాధారణ వర్షపాతం తథ్యమని ఐఎండి అంటున్నది. ఎల్‌నినో సంవత్సరాలన్నీ తక్కువ వర్షపాత సంవత్సరాలు కాబోవని అటువంటి 40 % సంవత్సరాల్లో సాధారణ, అంతకంటే ఎక్కువ వర్షపాతాలు నమోదయ్యాయని ఐఎండి డైరెక్టర్ జనరల్ మొహాపాత్ర అంటున్నారు. 1951 2022 మధ్య 15 సంవత్సరాల్లో ఎల్‌నినో పరిస్థితులు సంభవించగా అందులో ఆరేళ్ళు సాధారణ, అంతకంటే ఎక్కువ వర్షపాతాన్ని చవిచూశాయని ఐఎండి విడుదల చేసిన గణాంకాలు చెబుతున్నాయి.అయితే జూలై, ఆ సమీప కాలంలో ఎల్‌నినో పరిస్థితులు వాతావరణంలో ఏర్పడితే ఆ తొలకరి రెండో భాగం (ఆగస్టు సెప్టెంబర్) లో వర్షపాతంపై దాని ప్రభావం వుండవచ్చునని నిపుణులు భావిస్తున్నారు. 193 దేశాలు సభ్యులుగా వున్న ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్లుఎంఒ) లో ఇండియా కూడా వున్నదని అందుచేత దాని జోస్యాన్ని ప్రజలు విశ్వసించాలని ఐఎండి డైరెక్టర్ జనరల్ మొహాపాత్ర అంటున్నారు. కాలువల ద్వారా నీరందించే ఇరిగేషన్ సౌకర్యాలు లేని మెట్ట ప్రాంతాలకు వర్షపాతం అతి ముఖ్యమైనది. దేశంలో చాలా ప్రాంతాల్లో ఇరిగేషన్ సౌకర్యం లేని మాట వాస్తవం. అందుచేత ఐఎండి సమాచారం మెట్ట ప్రాంతాల వారికి గొంతులో చల్లని మంచినీరు పోసినంత ఆహ్లాదకరమైనది.

# తమ్మినేని సీతారాంపై నకిలీ డిగ్రీ ఆరోపణలు

### డాక్యుమెంట్స్ రిలీజ్ చేసిన టీడీపీ !

విజయవాడ, ఏప్రిల్ 29, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారం డిగ్రీ చదివినట్లు సమర్పించిన సర్టిఫికెట్లు నకిలీవని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి పునరుద్ఘాటించారు. తాము సమాచార హక్కు చట్టం ప్రకారం సేకరించిన వివరాల మేరకు ఆయన బీకాం చదివినట్లు అందజేసిన సర్టిఫికెట్లు బోగస్ అని తేలిందని నర్సిరెడ్డి స్పష్టం చేశారు. ఆయన ఈ మేరకు హైదరాబాద్‌లో డాక్యుమెంట్లు రిలీజ్ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ రికార్డుల్లో తన పేరు లేకుండానే సర్టిఫికెట్లు ఎలా వచ్చాయో స్పీకర్ తమ్మినేని చెప్పాలని నర్సిరెడ్డి హైదరాబాద్‌లో డిమాండ్ చేశారు. తమ్మినేని సీతారాం చదివినట్లు ప్రకటించుకున్న నాగర్‌కర్నూలు స్టడీ సెంటర్ రిజిస్టర్‌లో వివరాలు లేవు. ఆయన పేర్కొన్న హాల్‌టిక్కెట్టు కూడా వేరొకరి పేరుతో ఉంది. అలాంటప్పుడు ఆయన వద్ద ఉన్న సర్టిఫికెట్లు ఎవరు తయారు చేశారు? దీనిపై శాఖాపరంగా అధికారులు విచారణ జరపాలన్నారు. నకిలీ బాగోతంపై పోలీసులు దర్యాప్తు చేయాలని నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. నాగకర్నూలు స్టడీ సెంటర్‌లో 2015 విద్యా సంవత్సరంలో చదివిన విద్యార్థుల వివరాలివ్వాలని అంబేడ్కర్ యూనివర్శిటీ అధికారులను సమాచార హక్కు చట్టం కింద కోరాం. ఆ ఏడాది ఆ స్టడీ సెంటర్‌లో మొత్తం 839 విద్యార్థులు చదివారని పేర్కొంటూ ఆ విద్యార్థులు అందరి వివరాలను అంబేడ్కర్ యూనివర్సిటీ మాకు అధికారికంగా ఇచ్చింది. ఆ విద్యార్థుల జాబితాలో తమ్మినేని సీతారాం పేరు లేదన్నారు. తమ్మినేని సీతారాం డిగ్రీ పాసైనట్లు ఆయన ఇచ్చిన సర్టిఫికెట్‌లో ఉన్న హాల్ టికెట్ నెంబర్(1791548430)ను డి.భగవంత్ రెడ్డి పేరుతో ఉంది. అలాగే, సమాచారహక్కు చట్టం కింద ఓయూ అధికారులు, తమ్మినేనికి సంబంధించి మాకిచ్చిన సర్టిఫికెట్‌లు నిజమైనవా? కావా? అన్నది పరిశీలించాలని అంబేడ్కర్ యూనివర్శిటీ అధికారులను కోరాం. దానికి... ఆ వివరాలు తమ రికార్డులతో సరిపోవడం లేదని అంబేడ్కర్ యూనివర్శిటీ అధికారులు ధృవీకరించారు. దీన్నిబట్టి చూస్తే తమ్మినేని బీకాం డిగ్రీ సర్టిఫికెట్టు, ప్రొవిజినల్, మైగ్రేషన్, టీసీ అన్నీ కూడా నకిలీవే అని స్పష్టమవుతోందని నర్సిరెడ్డి స్పష్టం చేశారు. డిగ్రీ చదవకపోయినా చదివినట్లు దొంగ సర్టిఫికెట్‌తో అడ్మిషన్ పొందినందుకు ఆయనపై చర్య తీసుకోవాలని, ఆయన ఈ సర్టిఫికెట్లు ఎలా సంపాదించారో సమగ్ర దర్యాప్తు జరపాలని నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, న్యాయపోరాటానికి సిద్ధం కావాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుంచి తాము సమాచార హక్కు చట్టం కింద పొందిన సమాచారం ప్రతులను కూడా ఆయన విడుదల చేశారు.

# గుంటూరులో డ్రగ్స్ మాఫియా



గుంటూరు, ఏప్రిల్ 29, ఉగ్రవాద సంస్థలు తమ సభ్యులకు ఉత్ప్రేరకంగా వాడే మాదకద్రవ్యాలు మందులరూపంలో పల్నాడు నుంచి సప్లై అవుతున్నాయని పోలీసులు గుర్తించారు. ఈ ఉత్ప్రేరకం మందులను నర్సారావుపేట ప్రాంతంలో ఉన్న ఫార్మసీ కంపెనీలో తయారు చేస్తున్నట్లు నిర్ధారించారు. పల్నాడు జిల్లా నరసరావుపేట కేంద్రంగా భారీ ఎత్తున జరుగుతున్న ట్రెమడాల్ ట్యాబ్లెట్ల అక్రమ రవాణా గుట్టురట్టయింది. ఇప్పటికే కొన్ని వందల కోట్లలో ట్యాబ్లెట్లను అక్రమ రవాణా చేసినట్లు గుర్తించారు. ఉగ్రవాద సంస్థలు ఐసీస్, ఆఫ్రికా ప్రాంతంలోని బోకోహరమ్ లాంటి సంస్థలు ఈ మందులను విరివిగా ఆర్డర్ చేస్తూ ఉంటాయి. ఈ ఉగ్రవాద సంస్థలు తమ సభ్యులు అలసిపోకుండా నిరాటంకంగా పనిచేసేందుకు.. విధ్వంసాలకు ఒడిగట్టేందుకు ఈ ట్రెమాడాల్ డ్రగ్ టాబ్లెట్ రూపంలో తీసుకుంటారు. నొప్పుల నివారణ కోసం సూక్ష్మ మోతాదులో వాడేందుకు కేంద్ర ప్రభుత్వం చాలా కఠినమైన ఆంక్షలతో ఈ కాంబినేషన్ తో టాబ్లెట్ తయారీకి అనుమతి ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కాంబినేషన్ లో మాత్రమే తయారు చేయవలసి ఉంటుంది. ట్రెమాడాల్ మాదక ద్రవ్యంగా ఎక్కువగా ఉపయోగిస్తాన్నారని ప్రభుత్వం ఆక్షలు పెట్టింది.ఈ మందు వాడటం వల్ల నాడీ వ్యవస్థపై విపరీతమైన ప్రభావాన్ని చూపుతోంది. విపరీతంగా ఉత్ప్రేరితం పొంది విధ్వంసకర కార్యకలాపాలకు పూనుకుని భయోత్పతాన్ని సృష్టించేందు పనిచేస్తోంది. గత ఫిబ్రవరిలో అనుమతుల్లేని రూ.21 కోట్ల విలువైన పది లక్షల ట్రెమడాల్ ట్యాబ్లెట్లను సూడాన్ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఇప్పటి వరకు మూడున్నర కోట్ల ట్రెమడాల్ ట్యాబ్లెట్లను అక్రమ రవాణా చేసినట్లుగా విచారణలో గుర్తించిన ముంబై కస్టమ్స్ అధికారులు... ట్యాబ్లెట్లను ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న సేఫ్ ఫార్మా కంపెనీలో తయారైనట్లు నిర్ధారణ చేశారు. సేఫ్ ఫార్మా కంపెనీ డైరెక్టర్ సనగల శ్రీధర్ రెడ్డిని అరెస్ట్ చేసిన ముంబయి కస్టమ్స్ అధికారులు విచారణ చేపట్టారు. 2019లో సేఫ్ ఫార్మా కంపెనీలో మెజారిటీ వాటాను కొనుగోలు చేసిన శ్రీధర్ రెడ్డి, సేఫ్ ఫార్మా కంపెనీ డైరెక్టర్ లుగా ఉన్న ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలువురు వైసీపీ ప్రజా ప్రతినిధులు, ఇప్పటికే కొన్ని వందల కోట్ల రూపాయల ట్రెమడాల్ ట్యాబ్లెట్లను విదేశాలకు సరఫరా చేసినట్లుగా ముంబయి కస్టమ్స్ అధికారులు గుర్తించారు. కరోనా సమయంలో రెండు వందల కోట్ల విలువైన ట్యాబ్లెట్లను విదేశాలకు సేఫ్ ఫార్మా కంపెనీ సరఫరా చేసినట్లు సమాచారం. సేఫ్ పార్మా కంపెనీని పరిశీలించిన నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి చదలవాడ అరవిందబాబు.. ఈ సందర్భంలో అరవిందబాబు మాట్లాడుతూ...మాదక ద్రవ్యాల తయారీకి పాల్పడిన నిందితులు నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి అనుచరులేనని చదలవాడ అరవిందబాబు ఆరోపణ చేశారు. సేఫ్ ఫార్మా ఆగడాలపై సీబీఐ దర్యాప్తు చేయించాలని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి చదలవాడ అరవింద బాబు డిమాండ్ చేశారు. గుంటూరును వైసీపీ నేతలు డ్రగ్స్ కు అడ్డాగా మార్చారని ఆరోపించారు. నిందితులకు కఠిన శిక్షలు వేయాలని, ఈ వ్యవహారంలో ఉన్న అందరినీ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

# ఫ్లోటింగ్ జెట్టీతో గంగపుత్రులు...వెలుగురేఖలు

విజయనగరం, ఏప్రిల్ 29, విజయనగరం గంగపుత్రుల జీవితాల్లో వెలుగురేఖలు విచ్చుకోనున్నాయి. ఆధునిక వసతులను సమకూర్చడం ద్వారా, మత్స్యకారుల జీవన భృతికి భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. వీటిలో ఫ్లోటింగ్ జెట్టీ నిర్మాణం మలుపుగా చెప్పవచ్చు. సుమారు రూ.23.73 కోట్ల ఖర్చుతో విజయనగరం జిల్లా పూసపాటి రేగ మండలం చింతపల్లి వద్ద నిర్మితమయ్యే ఈ ఫిష్ ల్యాండింగ్ సెంటర్ పనులను, మే 3వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ప్రారంభిస్తారు. ఈ జెట్టీ నిర్మాణం పూర్తయితే మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెరగడమే కాకుండా, నాణ్యమైన మత్స్య ఉత్పత్తులు జిల్లా ప్రజలకు అందుబాటులోకి వస్తాయి. పర్యాటక పరంగా కూడా చింతపల్లి ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. విజయనగరం జిల్లా కేంద్రానికి 25 కిలోమీటర్ల దూరంలో, పూసపాటిరేగ మండలంలోని చింతపల్లి సముద్ర తీరం వద్ద ఫిష్ ల్యాండింగ్ సెంటర్ (ఫ్లోటింగ్ జెట్టీ)ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం ఇప్పటికే ఆరు ఎకరాల స్థలాన్ని గుర్తించారు. చింతపల్లితోపాటు చుట్టుప్రక్కల ప్రాంతంలోని తిప్పలవలస, మద్దూరు, కొత్తూరు, బర్రిపేట, నీలగెడ్డపేట, తమ్మయ్యపాలెం, పులిగెడ్డపాలెం, పతివాడ బర్రిపేట తదితర చోట్ల 16 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు ఉన్నాయి. వీటిలో అతిపెద్దదైన చింతపల్లి వద్ద ఈ ఫ్లోటింగ్ జెట్టీని నిర్మించాలని నిర్ణయించారు. దీనికి సుమారుగా రూ.23.73కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు.విజయనగరం జిల్లాలో సుమారు 21.44 కిలోమీటర్ల మేర సముద్ర తీరం ఉంది. చింతపల్లి వద్ద ఫ్లోటింగ్ జెట్టీ నిర్మాణం వల్ల సుమారు 4వేల మత్స్యకార కుటుంబాల్లోని 20 వేలమందికి మేలు జరుగుతుంది. జిల్లాలో గుర్తించబడిన 711 మోటరైజ్‌డ్ ఫిషింగ్ బోట్లు, 417 సంప్రదాయ పడవలు ఉన్నాయి. ఒక్క చింతపల్లి ప్రాంతంలోనే 487 మోటరైజ్‌డ్ ఫిషింగ్ క్రాఫ్ట్, 361 సంప్రదాయ పిషింగ్ బోట్లు ఉన్నాయి. రాష్ట్రంలో పూడిమడక తరువాత, చింతపల్లే రెండో పెద్ద ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌గా చెప్పవచ్చు. ఇక్కడ జెట్టీ నిర్మాణం వల్ల మత్స్యకారులు నిర్భయంగా సముద్రంలోకి వెళ్లే అవకాశం లభిస్తుంది. రాత్రి పగలూ చేపల వేటకు వెళ్లొచ్చు. మత్స్యకారులు తాము వేటాడిన చేపలను సులువుగా ఒడ్డుకు చేర్చడానికి వీలు అవుతుంది. మేలైన మత్స్య ఉత్పత్తులు ప్రజలకు సరఫరా అవుతాయి. తుఫాన్ల లాంటి సమయంలో జెట్టీ వల్ల మత్స్యకారుల పడవలకు రక్షణ లభిస్తుంది. లంగరు వేసుకోవడం సులువు అవుతుంది.సముద్ర తీరం నుంచి కెరటాలను దాటుకొని సముద్రంలోకి ప్రవేశించడం అత్యంత ప్రమాదకరమైన ప్రక్రియ. అందుకే కెరటాలు దాటి వెళ్లడం పునర్‌జన్మతో పోలుస్తారు. ఈ సమయంలోనే ఎక్కువమంది మత్స్యకారులు ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోతుంటారు. దీనికి భయపడి చాలామంది మత్స్యకారులు తమ వృత్తిని వదిలిపెట్టడం లేదా, జెట్టీ ఉన్న ప్రాంతానికి వలస వెళ్లిపోవడం జరుగుతోంది. విజయనగరం జిల్లాలో చేపలవేటలో అత్యంత నైపుణ్యం ఉన్న మత్స్యకారులు ఉన్నారు. వీరి నైపుణ్యానికి గొప్ప గుర్తింపు ఉంది. దేశంలో ఏ రాష్ట్రంలోకి వెళ్లినా, విజయనగరం జిల్లాకు చెందిన మత్స్యకారులు కనిపిస్తారు. విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో పనిచేస్తున్న బోటు డ్రైవర్లలో సగం మంది విజయనగరం జిల్లాకు చెందినవారే కావడం గమనార్హం. జెట్టీ నిర్మాణం వల్ల వీరంతా తమ ప్రాంతాలకు తిరిగివచ్చి, ఇక్కడే తమ కులవృత్తిని నిర్వహించుకొనే అవకాశం లభిస్తుంది. తద్వారా పురుష?లతోపాటు మత్స్యకార మహిళలకు కూడా ఉపాధి అవకాశాలు రెట్టింపవుతాయి. చింతపల్లిలో జెట్టీ నిర్మాణం జరిగితే, పర్యాటక పరంగా ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుంది. ఇప్పటికే చింతపల్లి బీచ్ జిల్లాలో ఏకైక సముద్రతీర సందర్శనీయ ప్రాంతంగా ఉంది. చింతపల్లి లైట్ హౌస్ కూడా నిత్యం సందర్శకులను ఆకర్షిస్తుంటుంది. ఇక్కడి కొండ సుమారు ఐదు కిలోమీటర్ల మేర సముద్రంలోకి పొడుచుకుపోయి ఉంటుంది. ఈ ప్రాంతంలో వందేళ్ల క్రితం మునిగిపోయిన పడవ అవశేషాలు ఇప్పటికీ కనబడతాయని మత్స్యకారులు చెబుతారు. పర్యాటక ప్రదేశంగా ఈ కొండ ప్రాంతాన్ని అభివృద్ధి చేయవచ్చు. అలాగే స్కూబా డైవింగ్ కు కూడా ఈ ప్రాంతం అనుకూలంగా ఉంటుంది. భోగాపురం విమానాశ్రయానికి దగ్గర ప్రాంతం కావడంతో, జాతీయ రహదారి కూడా సమీపంలోనే ఉండటంతో, పర్యాటక కోణంలో కూడా చింతపల్లి బీచ్‌కు గొప్ప భవిష్యత్తు ఉందని చెప్పవచ్చు.విజయనగరం జిల్లాలో ఫ్లోటింగ్ జెట్టీ నిర్మాణం నిజంగా అద్భుతమైన ఆలోచన. ఇందుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రిని జీవితాంతం రుణపడి ఉంటాం. ఈ జెట్టీ నిర్మాణం వల్ల మత్స్యకారుల బతుకులు మారతాయి. మా ప్రాణాలకు రక్షణ లభిస్తుంది. ఉపాధి అవకాశాలు ఎన్నోరెట్లు పెరుగుతాయి. దశలవారీగా ఇక్కడ ఫిషింగ్ హార్బర్‌ను నిర్మిస్తే, మరింత ప్రయోజనం చేకూరుతుంది.- బర్రి చిన్నప్పన్న, జిల్లా మత్స్యకార సహకార సొసైటీ అధ్యక్షులు, ఫిష్ కోపెడ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్

## గుడి ఓకే, అందులో సమంత ఎక్కడ ?

### - ట్రోల్స్ చూస్తే నవ్వు ఆగదు!

గుంటూరు తమిళనాడులో కుష్బూ కోసం అభిమాని గుడి కట్టారు. నయనతార, నిధి అగర్వాల్, నమితకు కూడా గుళ్ళు కట్టారు. అయితే, అవన్నీ తమిళనాడులో! తెలుగు నాట ఓ కథానాయికకు గుడి కట్టడం అనేది సమంత)తో మొదలు అయ్యిందని చెప్పాలి. సమంత కోసం ఆమె వీరాభిమాని, గుంటూరులోని బాపట్లలో ఆలపాడు గ్రామానికి చెందిన సందీప్ గుడి కట్టారు. ఈ సంగతి తెలిసిందే. సమంత పుట్టిన రో సందర్భంగా శుక్రవారం గుడి ఓపెన్ చేశారు. కేక్ కట్ చేయడంతో పాటు గ్రామస్థులు, అభిమానులను పిలిచి గ్రాండ్ ఈవెంట్ చేశారు. అక్కడి వరకు బావుంది. ఆ తర్వాతే అసలు కథ మొదలు అయ్యింది. అయితే, గుడిలో సమంత రూపమే ఒక రేంజ్ ట్రోలింగ్ మెటీరియల్ అయ్యింది.సందీప్ కట్టించిన గుడిలో బొమ్మ సమంతలా లేదనేది నెటిజనులు చెప్పే మాట. ఆ మాట చెప్పడమే కాదు, ట్రోల్స్ చేస్తున్నారు. 'బావుందన్నా... నిజంగా బావుంది అన్నా' అని ఒకరు కామెంట్ చేస్తే, 'అక్కడ సమంత లేదు కదా సార్! మరి, టెంపుల్ ఏంటి?' అని ఇంకొకరు మీమ్ క్రియేట్ చేశారు. 'టెంపుల్ ఓకే, మరి సమంత ఎక్కడ?', 'గుడి ఉంది కానీ సమంత లేదు' అంటూ ఓ స్థాయిలో విరుచుకుపడ్డారు జనాలు.

# భర్తను హత్య చేసి..

ఏలూరు, ఏప్రిల్ 29,అల్లూరి జిల్లా పాడేరులో దారుణ ఘటన జరిగింది. భర్తను హత్య చేసి అనారోగ్యంతో మృతి చెందినట్లు క్రియేట్ చేసిందో మహిళ. జి.మాడుగుల మండలం నేరేడువలస గ్రామానికి చెందిన ఉద్రాక్ష హరి విజయ్ ను ఈ నెల 18న అతని భార్య ప్రీతి... తన భర్తను ఆరోగ్యం బాలేదని పాడేరు గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకువచ్చింది. పాడేరు ఆసుపత్రిలో జాయిన్ చేసి ఏ అనుమానం రాకుండా చికిత్స పొందుతూ మరణించినట్లు చిత్రీకరించింది. విజయ్ మృతిపై అనుమానస్పద కేసు నమోదు చేసిన పోలీసులు.. పోస్టుమార్టం, కాల్ డేటా ఆధారంగా విజయ్ ది సహజమరణం కాదు హత్యగా నిర్ధారించారు. ప్రీతి, ఆమె తండ్రి శంకర్ రావు, మరికొంత మంది కలిసి చోడవరం మారుతీ నగర్ లోని వారి ఇంటి వద్దనే విజయ్ ను హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతుని మామ, ప్రీతి తండ్రి సమారెడ్డి శంకర్ రావు ను అరెస్టు చేసిన పాడేరు పోలీసులు.. కేసును చోడవరం పోలీసులకు బదిలీ చేశారు.అల్లూరి జిల్లాలో ఫైనాన్స్ వ్యాపారి భార్య ఘాతుకానికి పాల్పడింది. తండ్రితో కలిసి భర్తను హత్య చేసింది. జి.మాడుగుల మండలం నేరేడువలస గ్రామానికి చెందిన లోంజ ఉద్రాక్ష హరి విజయ్ ది హత్యేనని పోలీసులు తేల్చారు. ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయతీ చివుకుచింతకి చెందిన సమరెడ్డి ప్రీతితో హరి విజయ్ కు 2014లో ప్రేమ వివాహం జరిగింది. వీరికి ఒక పాప ఉంది. విజయ్ ఫైనాన్స్ వ్యాపారం చేస్తుంటాడు. ఫైనాన్స్ వ్యాపారం విషయంలో భార్యాభర్తలిద్దరికి తరచూ గొడవలు వచ్చేవి. విజయ్ ను చంపేయాలని ప్రీతి, ఆమె తండ్రి కుట్ర పన్నారు. ఈనెల 17వ తేదీ రాత్రి విజయ్ కు స్నేహితులతో కలిసి మద్యం తాగించారు. మత్తులో ఉన్న విజయ్ ముఖంపై దిండుతో నొక్కి హత్య చేశారు. 18వ తేదీ ఉదయం మృతదేహాన్ని కారులో పాడేరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చి గుండెపోటుతో కోమాలోకి వెళ్లిపోయాడని డ్రామా ఆడారు. అప్పటికే విజయ్ మృతి చెందినట్లు వైద్యులు స్పష్టం చేశారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసిన పోలీసులు... కాల్ డేటా, పోస్ట్ మార్టం నివేదిక ఆధారంగా ప్రీతి సహా ఏడుగురిని నిందితులను గుర్తించారు. ప్రీతి తండ్రి శంకరరావును అరెస్టు చేశారు. పరారీలో ఉన్న విజయ్ భార్య ప్రీతితో పాటు మరొక ఐదుగురి కోసం గాలింపు చేపట్టారు.

# మత్స్యకారులకు మద్దతుగా జనసేన సభ

కాకినాడ కాకినాడ ఏటిమొగ ప్రాంతంలో ఉన్న మత్స్యశాఖ కార్యాలయం ఎదుట జనసేన పార్టీ ఆధ్వర్యంలో మత్స్యకారుల బాసటగా జనసేన భారీ సభను నిర్వహించింది. ఈ సభకు జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర వేట విరామ సమయంలో ప్రభుత్వం ప్రతీ కుటుంబానికి పదివేల రూపాయలు పరిహారంగా ఇస్తుందని అది సరిపోదని, అలాగే అర్హులైన వారికి అనేక నిబంధనలు పెట్టి చాలా మందిని తొలగిస్తోందన్నారు. సముద్రంలో వేటకు వెళ్ళిన మత్స్యకారుడు ప్రమాదవశాత్తు మరణిస్తే అతను మృతదేహం దొరికితేనే పరిహారం ఇస్తామని సూచించే నిబంధన తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. మత్స్యకారులకు మేలు చేసేలా జీవోలో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం మత్స్యకారులఐజ ప్రభుత్వం తప్పుడు లెక్కలను చెబుతోందని దాన్ని సరి చేయాలన్నారు. కాకినాడ కుంభాభిషేకం రేవులో సముద్రం పై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని దీన్ని అడ్డుకుంటామని మనోహర్ భరోసా కల్పించారు. సీఎం జగన్ అవగాహన లేని విధానాల వల్ల అన్ని వృత్తుల వారు అనేక రకాల ఇబ్బందులు గురవుతున్నారని ఆయన చెప్పారు. అంతకుముందు జనసేన పార్టీ మత్స్యకార విభాగం అధ్యక్షుడు బొమ్మిడి నాయకర్ జనసేన ఆశయాలను, అధినేత పవన్ కళ్యాణ్ విధానాలను వివరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతపత్రాన్ని మత్స్యశాఖ జేడి కార్యాలయంలో అందించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ముత్తా శశిధర్, పంతం నానాజీ, కందుల దుర్గేష్, తుమ్మల బాబు, మాకినీడి శేషకుమారి, వరుపుల తమ్మయ్య బాబు, వేగుళ్ల లీలా కృష్ణ, సంగిశెట్టి అశోక్, కడలి ఈశ్వరి, సుంకర కృష్ణవేణి, బొంతు రాజేశ్వరరావు, డిఎంఆర్ శేఖర్, టీవీ రామారావు, పోలిశెట్టి చంద్రశేఖర్, రెడ్డి అప్పలనాయుడు, పితాని బాలకృష్ణ ,బద్దిరెడ్డి రాము, శెట్టిబత్తుల రాజబాబు, పాఠంశెట్టి సూర్యచంద్ర, బండారు శ్రీనివాస్, అత్తి సత్యనారాయణ, మేకా విశ్వనాథ్, తుమ్మల చందు, తదితరులు పాల్గొన్నారు

# విశాఖలో అదానీ డాటా సెంటర్,

### ప్రత్యక్షంగా 40 వేల మందికి ఉపాధి

విశాఖపట్నంఆంధ్రప్రదేశ్ లో డేటా సెంటర్, ఐటీ పార్కుల అభివృద్ధి కోసం అదానీ గ్రూపు భారీగా పెట్టుబడులు పెట్టనుంది. ఏకంగా, రూ. 21,844 కోట్ల భారీ పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించింది. మొత్తం 300 మెగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ తో పాటు బిజినెస్ ఐటీ పార్కు, స్కిల్ కాలేజీ, రీక్రియేషన్ సెంటర్లను అభివృద్ధి చేసే విధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. విశాఖ పట్నంలోని మధుర వాడ సమీపంలో కాపులుప్పాడ వద్ద ఎకరం కోటి రూపాయల చొప్పున 190.29 ఎకరాలను అదానీ గ్రూపుకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. అదానీ గ్రూపు పెట్టదలచిన డేటా సెంటర్ ద్వారా ప్రత్యక్షంగా 39,815 మందికి ఉపాధి లభించనుంది. మొదట 130 ఎకరాల్లో 200 మెగావాట్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన అదానీ గ్రూపు.. ఆ తర్వాత మరో 100 మెగావాట్ల డేటా సెంటర్ ను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొంది. దీంతో మరో 60.29 ఎకరాలను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టు కోసం అదానీ గ్రూపు విశాఖ టెక్ పార్క్ లిమిటెడ్ పేరుతో ప్రత్యేక కంపెనీని ఏర్పాటు చేసింది. మే 3న అదానీ గ్రూపు అధికారుల సమక్షంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డేటా సెంటర్ నిర్మాణ పనులకు భూమి పూజ చేయనున్నారు. ఉద్యోగాల కల్పన ఆధారంగానే రాయితీలు, ప్రోత్సాహకాలను ఇచ్చే విధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సర్కారు వీటీపీఎల్ తో ఒప్పందం చేసుకుంది. మొత్తం 5 దశల్లో ఈ ప్రాజెక్టును మొత్తంగా 7 సంవత్సరాల్లో పూర్తి చేయనున్నారు. ఇక ఈ ప్రాజెక్టు ద్వారా 39,815 మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పిస్తామని వీటీపీఎల్ సమర్పించిన ప్రాజెక్టు రిపోర్టులో పేర్కొంది. మొదటి దశలో మూడేళ్ల కాలంలో కనీసం 40 మెగావాట్ల డేటా సెంటర్ ను అందుబాటులోకి తీసుకు రావడంతో పాటు 30 శాతం మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పించాల్సి ఉంటుందని ఏపీ సర్కారు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. 4 సంవత్సరాల్లో 50 శాతం మందికి ఉపాధి కల్పించడంతో పాటు ఏడేళ్లలో పూర్తిగా 39,815 మందికి ఉపాధి కల్పించాలని స్పష్టంగా పేర్కొంది.300 మెగావాట్ల డేటా సెంటర్ ద్వారా ప్రత్యక్షంగా 1,860 మందికి ఉపాధి లభించనుండగా, ఐటీ బిజినెస్ పార్క్ ద్వారా 32 వేల మందికి పైగా ఉపాధి దొరకనుంది

# వివాదంలో విశ్వరూప్ తనయుడు..

అమలాపురం, ఏప్రిల్ 29, తండ్రి స్థానంలో ఎలాగైనా పాగా వేయాలన్న తపనో తెలియదు.. తండ్రి తరువాత వారసత్వం తనకే దక్కాలన్న ఆత్రుతో తెలియదు. మొత్తం మీద తనయుని తాపత్రయం మాత్రం చర్చకు దారితీస్తోంది. తండ్రి అరోగ్య పరిస్థితుల వల్ల తానే రంగంలోకి దిగాల్సి వచ్చిందని చెప్పుకుంటున్న మంత్రి కుమారుడికి చేదు అనుభవాలే ఎదురవుతున్నాయి. తాజాగా అమలాపురం అల్లర్ల కేసులకు సంబంధించి ప్రశ్నల వర్షం కురిపించిన కొందరు మీరు అసలు ఏ హోదాలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తిరుగుతున్నారని ప్రశ్నించడంతో మళ్లీ చర్చల్లోకి ఎక్కారు ఇంతకీ ఎవరా తనయుడు.

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ సొంత నియోజకవర్గం అమలాపురంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతోంది. ఆయన ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా నియోజకవర్గంలో కార్యక్రమం టార్గెట్ పూర్తికాలేదు. అయితే ఇప్పటికే అమలాపురం అర్బన్, రూరల్, ఉప్పలగుప్తం మండలాల్లోని పలు ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చాలా వరకు పూర్తి అయినా ఇంకా అల్లవరం మండలంలో చాలా గ్రామాలు పెండింగ్‌లో ఉండిపోయాయి. దీంతో వేగంగా టార్గెట్ పూర్తిచేసేందుకు ప్రయత్నిస్తుండగా మంత్రి తనయుడు శ్రీకాంత్ ఆ బాధ్యతలో నిమగ్నమయ్యారు. నియోజకవర్గంలో అన్నీ తానై నడిపిస్తున్నారు. ఈనేపథ్యంలో పలు చోట్ల చేదుఅనుభవాన్ని ఆయన చవిచూడాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. అల్లవరం మండలంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వైసీపీలోనే రెండు వర్గాల మధ్య రగడ నెలకొంది. ఇదే ప్రాంతానికి చెందిన చొల్లంగి రమణ అనే కార్యకర్త అమలాపురం అల్లర్ల ఘటనలో అమాయకులమైన వారిపై కేసులు పెట్టారని ప్రశ్నించాడు. అంతేకాకుండా అసలు మీరు ఏ హోదాతో ఇక్కడికి వచ్చారని ప్రశ్నించడం పెద్ద దుమారమే రేపింది. దీంతో అక్కడున్న మరికొంత మంది దీనిని తప్పుపట్టడం ఇలా మొత్తం పెద్ద దుమారమే లేచినంతపనైంది. ఒకరిపై ఒకరు వాగ్వాదానికి దిగి రసాభాసగా మారి తీవ్ర గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఏమైనా ఉంటే మంత్రి విశ్వరూప్‌ను అడగాలని ఓ వర్గం అంటే అలా అయితే ఈయన ఎందుకొచ్చాడని మరో వర్గం ఇలా మాటలయుద్ధమే నడిచింది. పరిస్థితిని గ్రహించిన మంత్రి తనయుడు సర్ధిచెప్పి అక్కడి నుంచి వెనుతిరగాల్సి వచ్చింది. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి విశ్వరూప్ పాల్గొన్నప్పుడు అమలాపురం ఎంపీ చింతా అనురాధకు తగిన ప్రాధాన్యతనిచ్చి ఆమెతో కలిసే అడుగులు వేసేవారు. అయితే ప్రస్తుతం ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న మంత్రి తనయుడు శ్రీకాంత్ అన్నీ తానై పక్కనున్న వారికి కనీసం మాట్లాడే అవకాశం లేకుండా చేసుకుపోతున్నారని దీంతో విసుగెత్తిన ఎంపీ కార్యక్రమానికే దూరం అయిపోయారని పార్టీలోనే చెప్పుకుంటున్నారు. కోడూరుపాడు అనే ప్రాంతంలో పాల్గొన్న ఎంపీ మంత్రి తనయుడు శ్రీకాంత్ వ్యవహారశైలి నచ్చకే అక్కడి నుంచి అర్ధంతరంగా వెనుతిరిగారని పలువురు చెబుతున్నారు. ఇటీవలే విజయవాడలో జరిగిన ఎస్సీ నాయకుల సమాశంలో ఎంపీ మాట్లాడిన మాట వివరం తెలుసుకోకుండా మంత్రి విశ్వరూప్ కూడా ఎంపీ ఆమె అలా మాట్లాడడం ఆమె విజ్ఞతకే వదలేస్తున్నానని అనడం కూడా పెద్ద దుమారమే రేపింది. ఇంతకీ ఎంపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడకుండానే మాట్లాడినట్లుగా భావించి మంత్రి అలా మాట్లాడడంతో ఎంపీ వర్గం తీవ్ర అసంతృప్తిలో ఉన్నారట. ఇటీవల నియోజకవర్గంలోని తుమ్మలపల్లి గ్రామ కమిటీ అధ్యక్షున్ని ఆకస్మికంగా మార్చిన మంత్రి తనయుని తీరుపై ఆగ్రామంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రికి ఫ్యాక్స్ ద్వారా ఫిర్యాదు చేశారు. దీంతో ఐ.ప్యాక్ ప్రతినిధి ప్రభాకరన్ సీన్‌లోకి ఎంటర్ అయ్యే పరిస్థితి వచ్చింది. అవరమైతే మూకుమ్మడిగా రాజీనామా చేస్తామని వారు పట్టుపట్టి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకోవడంతో చివరకుఈ విషయం మంత్రి విశ్వరూప్ దృష్టికి వెళ్లి ఆయన పాత కమిటీనే కొనసాగిస్తాం.. అది తనకు తెలియకుండా జరిగిందని నచ్చచెప్పడంతో వివాదం సద్దుమనిగింది. ఏది ఏమైనా మంత్రి తనయుని తాపత్రయం మాత్రం అటు తండ్రికి కొత్తచిక్కులు తీసుకొస్తుండగా పార్టీకు మంచి కంటే నష్టమే జరుగుతోందని పలు గుసగుసలు వినిపిస్తున్నాయి.

# కుప్పంలో మారుతున్న స్ట్రాటజీలు...

తిరుపతి, ఏప్రిల్ 29, కుప్పంలో టీడీపీ కొత్త స్ట్రాటజీని ఫాలో అవుతోంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజారిటీ లక్ష్యంగా వ్యూహం పన్నుతోంది. 38 మందితో కమిటీ ని నియమించింది. శాసనమండలి ఎన్నికల్లో సత్తా చాటిన కొత్త ఎమ్మెల్సీకి కమిటీ బాధ్యతలను అప్పగించింది. టీడీపీ హై కమాండ్ తీసుకున్న కీలక నిర్ణయం పెద్ద చర్చకు దారితీసింది. వై నాట్ 175. ఇది వైసిపి స్ట్రాటజీ. ఏపీలోని అన్ని సీట్లలో గెలుస్తామన్న ధీమాతో కుప్పంలోనే ఈ స్లోగన్ తెరమీదికి వచ్చింది. గోడలపైకి టార్గెట్ ను తీసుకొచ్చింది. ఏడాదిన్నర క్రితం వైసీపీ అధినేత జగన్ సీఎం హోదాలో కుప్పం లో అడుగుపెట్టిన రోజు ఈ నినాదం పొలిటికల్ గా దద్దరిల్లింది. కుప్పం గోడలపై వైనాట్ 175 టార్గెట్ అందరినీ ఆకట్టుకునేలా చేసింది. టీడీపీ అధినేత చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో వైసీపీ నినాదం టిడిపిని ఉ లిక్కిపడేలా చేసింది. కొత్త ఆలోచనకు అవకాశం కల్పించింది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబుకు మెజారిటీ గణనీయంగా తగ్గడం, ఆ తరువాత జరిగిన స్థానిక సంస్థలు ఎన్నికల్లో వైసీపీ దూకుడు ప్రదర్శించడంతో టీడీపీలో కలవరం మొదలైంది. మంత్రి పెద్దిరెడ్డి కుప్పం టార్గెట్ గానే పొలిటికల్ స్టెప్స్ వేయడంతో కుప్పంపై టీడీపీ హై కమాండ్ మరింతగా ఫోకస్ చేసింది. ప్రతి 3 నెలలకు ఒకసారి చంద్రబాబు స్థానిక ఎమ్మెల్యే గా కుప్పం పర్యటనకు రావడమే కాకుండా కుప్పంలో సొంతింటి నిర్మాణానికి శ్రీకారం చుట్టాల్సి వచ్చింది. శరవేగంగా ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసే పనిలో నిమగ్నం చేసింది. కాగా 2024 ఎన్నికల్లో కొత్త స్ట్రాటజీని ఫాలో అయ్యేలా ప్లాన్ చేసింది. కుప్పంలోని 4 మండలాల్లో ప్రస్తుతం ఒక్కో లీడర్ పెత్తనం కొనసాగుతుండగా ఇందుకు భిన్నంగా ఎన్నికల కమిటీ తెరమీదకి తెచ్చింది. స్థానిక నాయకత్వంపై గత కొంతకాలంగా కేడర్ లో ఉన్న అపనమ్మకం, వ్యతిరేకతకు చెక్ పెట్టాలని భావిస్తున్న హై కమాండ్ కేడర్ లో ఉన్న కన్ఫ్యూజన్ పార్టీకి నష్టం జరుగుతుందని భావించింది. ఇప్పటివరకు ఉన్న ఆ నలుగురు ముఖ్య నేతలే కుప్పం టీడీపీకి దిక్కు కావడంతో పార్టీ లీడర్లపై కేడర్ చేస్తున్న ఫిర్యాదులు చంద్రబాబుకు సైతం ఇబ్బందిని కలిగించాయి. ఈ నేపథ్యంలోనే ద్వితీయ శ్రేణి టిడిపి కేడర్ ను వైసిపి అట్రాక్ట్ చేసింది. పట్టు సడలుతున్న పార్టీ పరిస్థితిని గుర్తించిన పార్టీ హై కమాండ్ 2024 ఎన్నికలకు వ్యూహం మార్చా లనుకుంది. మొదటికే మోసం రాకుండా జాగ్రత్త పడింది. ఇందులో భాగంగానే లక్ష ఓట్ల మెజారిటీని టార్గెట్ గా చేసుకుంది. 2024 ఎన్నికల్లో చంద్రబాబుకు రికార్డు మెజారిటీ సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటిదాకా కుప్పం రాజకీయాన్ని నడిపించిన పాతతరం నేతల్ని పక్కనపెట్టి యువ నాయకత్వాన్ని ఎంకరేజ్ చేయాలని నిర్ణయించింది. ఒకరిద్దరు నేతల పెత్తనానికి ఇకపై చాన్స్ లేకుండా చేసింది. ఏకంగా 38 మందితో ఎన్నికల కమిటీ వేసింది. కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబుకు లక్ష ఓట్ల మెజారిటీనే లక్ష్యంగా వ్యూహం పన్నిన టిడిపి హై కమాండ్ కుప్పం టీడీపీ వ్యవహారాలను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు అప్పగించింది. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీగా గెలిచిన కంచర్ల శ్రీకాంత్ ను 38 మంది పార్టీ సభ్యులతో ఏర్పాటైన కుప్పం నియోజకవర్గ ఎన్నికల కమిటీకి చైర్మన్ ను చేసింది. . వారంలో 3 రోజులపాటు కుప్పం లోనే కంచర్ల శ్రీకాంత్ మకాం ఉండేలా ప్లాన్ చేసింది. గత శాసనమండలి ఎన్నికల్లో సత్తా చాటిన శ్రీకాంత్ కు కుప్పం బాధ్యతలను అప్పగించడం వెనుక వ్యూహం ఏమిటన్న చర్చ నడుస్తుండగా వైసీపీ టీడీపీ ఎత్తుగడను అబ్జర్వ్ చేస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల తరహాలోనే చంద్రబాబుకు చెక్ చెప్పాలన్న కసరత్తు మంత్రి పెద్దిరెడ్డి డైరెక్షన్ లో జరుగుతుండగా లక్ష ఓట్ల టీడీపీ టార్గెట్ వైసీపీ లోనూ చర్చకు తెరలేపింది.

## ఆటోమొబైల్స్ దుకాణంలో అగ్ని ప్రమాదం

చిత్తూరు పలమనేరులో బిస్మిల్లా ఆటోమొబైల్స్ దుకాణంలో అగ్నిప్రమాదం జరిగింది. దుండగులు కారులో వచ్చి కారు వెనుక భాగంతో దుకాణం షటర్స్ ఢీ కొట్టి పెట్రోల్ పోసి అంటించి పారిపోతున్న దృశ్యాన్ని స్థానికుడు గమనించాడు. ఈ ఘటనలో కారు వెనుక భాగం లో కూడా మంటలు వ్యాపించాయని చెబుతున్నాడు. మంటలు వ్యాపించిన కారుతో సహా సంఘటనా స్థలం నుంచి దుండగులు పారిపోయారు. పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ను పరిశీలిస్తున్నారు. దుకాణంలోని పూర్తి సరుకు దగ్ధం అయింది. 20 లక్షల సరుకు, మూడు లక్షల నగదు అగ్నికి ఆహుతైదని సమాచారం. మంటలను గుర్తించి ఫైర్ సిబ్బందికి సమాచారం స్థానికులు అందించారు. మంటలను అదుపు లోకి వచ్చాయి. అగ్ని ప్రమాదం సహజంగా జరిగిందా లేదా ఉద్దేశపూర్వకంగా జరిగిందా అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

# రాజమండ్రిలో టీడీపీ వర్సెస్ జనసేన...

రాజమండ్రి, ఏప్రిల్ 29, రాజమండ్రి అర్బన్ టిక్కెట్ వ్యవహారం ఇప్పుడు టీడీపీలో హాట్ టాపిక్ అవుతోందట. ఈసారి కూడా సీటు తమ కుటుంబానికే ఖరారు చేశారని ఇటీవల సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు చేసిన ప్రకటనే ఇందుకు కారణమట. పనిలో పనిగా తన కుమారుడు వాసు ఈసారి పోటీలో ఉంటారని కూడా క్లారిటీ ఇచ్చేశారట ఆయన. సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ భర్తే వాసు. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా ఉన్నారాయన. వాళ్ళు ఎవరైనా.. ఏ పదవిలో ఉన్నా? పార్టీ టిక్కెట్ ఖరారు విషయాన్ని అధిష్టానం ప్రకటించాలిగానీ? ఎవరికి వాళ్ళు చెప్పేసుకోవడం ఏంటన్నది ఇప్పుడు రాజమండ్రి టీడీపీలో జరుగుతున్న చర్చ అట. వచ్చే ఎన్నికల్లో రాజమండ్రి సిటీ టిక్కెట్ కోసం తానూ పోటీలో ఉంటానని ఇప్పటికే చాలాసార్లు చెప్పారు పార్టీ సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి. దీంతో ఆదిరెడ్డి, గోరంట్ల ఫ్యామిలీల మధ్య ఈసారి టిక్కెట్ వార్ తప్పదేమోనన్న అనుమానాలు కేడర్‌లో పెరుగుతున్నాయి. వచ్చే నెలలో టీడీపీ మహానాడు రాజమండ్రిలోనే జరగనుండటంతో? ఈ టిక్కెట్ వ్యవహారం ఆసక్తిగా మారిందట. పార్టీ ఆవిర్భావం నుంచి రాజమండ్రిలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వరుసగా ఆరు సార్లు పోటీ చేశారు బుచ్చయ్యచౌదరి. 2014లో అనూహ్యంగా ఆయన్ని రూరల్ నియోజకవర్గానికి పంపింది అధిష్టానం. ఆ ఎన్నికల్లో పొత్తులో భాగంగా సిటీ టిక్కెట్ ను బీజేపీకి కేటాయించింది. తర్వాత 2019లో కూడా బుచ్చయ్యను రూరల్‌కే పరిమితం చేసి సిటీ టిక్కెట్‌ను ఆదిరెడ్డి భవానీకి ఇచ్చింది నాయకత్వం. వైసీపీ హవాలో కూడా ఇద్దరూ గెలిచారు. కానీ.. బుచ్చయ్య తన సొంత నియోజకవర్గమైన రాజమండ్రి సిటీని వదులుకోలేకపోతున్నారట. అందుకే ఈసారి ఎలాగైనా తిరిగి అక్కడి నుంచి పోటీ చేయాలనుకుంటున్నారట. దీంతో ఈసారి ఈ వ్యవహారం అధిష్టానానికి తలనొప్పి కాబోతోందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఆదిరెడ్డి అప్పారావు చేసిన వ్యాఖ్యలే అందుకు బలమిస్తున్నాయి. ఎవరెవరో టిక్కెట్ తమదే అంటుంటారనీ? చంద్రబాబు మాత్రం క్లారిటీ ఇచ్చేశారని, ఈ వ్యవహారానికి ఫుల్ స్టాప్ పడినట్టేనని కార్యకర్తలతో చెప్పారట అప్పారావు. సాధారణంగా ఇలాంటి విషయాల్లో వెంటనే కౌంటర్ వేసే బుచ్చయ్య ఈసారి మాత్రం తొందరపడకుండా ఆచితూచి వ్యవహరిస్తున్నారట. పైగా రూరల్‌లో తనవని తాను చేసుకుపోతున్నారట. ఆదిరెడ్డి వాసుని రాజమండ్రి ఎం.పీ అభ్యర్థిగా పోటీ చేయించాలని గతంలో ప్రతిపాదించింది టి.డి.పి అధిష్టానం. అందుకు తాను సుముఖంగాలేనని అప్పట్లో చెప్పారట ఆయన. దీంతో పీటముడి మరింత బిగుసుకుంటోందట. ప్రస్తుతం బుచ్చయ్య ప్రాతినిధ్యం వహిస్తున్న రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో జనసేన పార్టీకి పట్టు ఉంది. ఒకవేళ పొత్తు కుదిరితే.. ఈ సీటును జనసేన ఖచ్చితంగా వదులుకోబోదని అంటున్నారు. అదే జరిగితే గోరంట్లకు టిక్కెట్ ఎక్కడ అనేది ప్రశ్నగా మారింది. అయితే ఈసారి టిక్కెట్ తమదేనని ఆదిరెడ్డి ఫ్యామిలీ ప్రకటించుకుంటోంది తప్ప అధినాయకత్వం నుంచి స్పష్టమైన ప్రకటన రాలేదు కదా? అన్న ప్రశ్నలు కూడా కేడర్‌లో ఉన్నాయట. గోరంట్లకు స్పష్టమైన హామీ ఇవ్వకుండా ఆదిరెడ్డి కుటుంబం విషయంలో ఏకపక్ష నిర్ణయాలు చంద్రబాబు తీసుకోబోరన్న చర్చలు కూడా నడుస్తున్నాయట. మరోవైపు పక్కనే ఉన్న రాజానగరంలో టీడీపీ ఇన్చార్జ్ లేరు. దీంతో బుచ్చయ్య చౌదరిని అక్కడికి పంపవచ్చన్న ఊహాగానాలు సైతం ఉన్నాయి. మహానాడు టైంకి బుచ్చయ్య చౌదరి విషయంలో క్లారిటీ వచ్చే అవకాశం ఉందంటున్నాయి పార్టీ వర్గాలు

# కేఏ పాల్ లింక్ ఏమిటీ

కాకినాడ, ఏప్రిల్ 29, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ మరోసారి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను టార్గెట్ చేశారు. కేఏ పాల్ అమరావతిలో మాట్లాడుతూ.. ప్రజాశాంతి పార్టీ గుంటూరు జిల్లా కమిటీ ఏర్పాటు చేశామని, రెండు తెలుగు రాష్ట్రాల నుంచి లక్షల మంది ఆన్‌లైన్‌లో ప్రజాశాంతి పార్టీలో చేరుతున్నారని చెప్పారు. ప్రతి గ్రామానికి సర్పంచ్ ద్వారా కోటి రూపాయలు ఇస్తానని ఈ సందర్భంగా చెప్పారు. ఐదు సంవత్సరాలలో రాజధాని ఎందుకు కట్టలేదని చంద్రబాబును కేఏ పాల్ ప్రశ్నించారు. చంద్రబాబు 5 లక్షల కోట్లు, జగన్ నాలుగు లక్షల కోట్లు అప్పులు చేసారు. పవన్ కళ్యాణ్ డ్యాన్స్ వేస్తే రాష్ట్రంలో అప్పులు తీరుతాయా అని అడిగారు. కేంద్ర ప్రభుత్వం తనను మానసికంగా, శారీరకంగా హింసిస్తోందని కేఏ పాల్ ఆరోపించారు. ఛారిటీ డబ్బు ఒక్క రూపాయి కూడా పార్టీకి వాడటం లేదన్నారు పాల్. కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా స్టీల్ ప్లాంట్‌లో పని చేస్తున్న 44 వేలమంది ఉద్యోగులు రోడ్డున పడతారు. నన్ను స్టీల్ ప్లాంట్‌లో కి రానివ్వకుండా అడ్డుకుంటున్నారు. విశాఖ ఉక్కును కాపాడేందుకు తన ప్రాణాలు అయినా పణంగా పెడతాను అన్నారు. మరోవైపు విశాఖ ఉక్కు ప్రవేటీకరణకు వ్యతిరేకంగా పిల్ దాఖలు చేశానని తెలిపిన పాల్ గతంలో వేసిన పిల్ కు ఈ పిల్ కు సంబంధం లేదన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం కోసం భూములు ఇచ్చిన రైతులను కూడా పరిగణలోకి తీసుకోవాలని నేను కోర్టు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. అలాగే అక్కడి ఉద్యోగులు షేర్ హోల్డర్స్ కాకూడదని యజమనులు భాగస్వాములు కావాలని అన్నారు. తాను కోర్టులో న్యాయ పోరాటం చేసిన అన్ని కేసుల్లో విజయం సాధించానని గుర్తు చేశారు. అందుకే ఈ స్టీల్ ప్లాంట్ పిటీషన్ పై కూడా విజయం సాధిస్తానని పాల్ ధీమా వ్యక్తంచేశారు. 3 లక్షల కోట్ల రూపాయల స్టీల్ ప్లాంట్ ను కేవలం 3 వేల కొట్ల రూపాయలకు అమ్మాలని చూస్తుండడం దారుణమన్నారు. 58 మంది మిలినియర్ ఫ్రెండ్స్ తో ప్రవేటీకరణ కాకుండా అడ్డుకుంటానని తెలిపారు. ఇష్టానుసారంగా గంగవరం పోర్టును కూడా అమ్మేశారని ఆరోపించిన పాల్ ప్రత్యేక హోదా రాష్ట్రానికి ఇవ్వలేదని.. ఏపీలో ఉన్న ఆస్తులను ప్రవేట్ పరం చేశారని మండిపడ్డారు. స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ కాకుండా ప్రాణ త్యాగం చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నానని స్పష్టంచేశారు. 4 వేల కోట్ల రూపాయలు తెచ్చి స్టీల్ ప్లాంట్ కోసం నెల రోజుల్లో డొనేషన్ ఇస్తానని స్టీల్ ప్లాంట్ అప్పుల్లో ఉంటే ఆ అప్పులన్నీ తీర్చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ పై విమర్శలు చేశారు స్టీల్ ప్లాంట్ కొంటామని బిడ్ వేస్తామని సీఎం కేసీఆర్ పొలిటికల్ డ్రామా ఆడారు అంటూ ఆరోపించారు. స్టీల్ ప్లాంట్ విషయం కేసీఆర్ పొలిటికల్ స్టంట్ చేసిన వినోదం చూశారు అంటూ ఎద్దేవా చేశారు. మరోవైపు పవన్ పై సెటైర్లు వేస్తూనే.. ఆయనకు ఆఫర్ ఇచ్చారు. తమ్ముడు పవన్ కల్యాణ్ సినిమాల్లో బిజీగా ఉన్నారంటూ పాల్ పవన్ పై సెటైర్లు వేశారు. పవన్ ఎలాగూ గెలవలేవని.. తనతో వచ్చి పోరాటం చేయాలని పిలుపు ఇచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం తాను పోరాడుతున్నానని.. తన పోరాటంలో పవన్ కూడా భాగస్వామ్యం కావాలని కోరారు. ఇప్పటికే సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ, గద్దర్ నాతో కలిసి వచ్చారని వారిలాగా పవన్ కూడా వచ్చి తనతో చేయి కలుపాలని కోరారు. అందరం కలిసి విశాఖ ఉక్కు కోసం కలిసి పోరాటం చేద్దాం?రా తమ్ముడు అంటూ పిలుపునిచ్చారు. నాకు పర్మిషన్ ఇస్తే నాకున్న ఆస్తులు అమ్మి స్టీల్ ప్లాంట్‌కు కడతానని అన్నారు. జేడీ లక్ష్మీనారాయణను పార్టీలోకి ఆహ్వానించామని.. సానుకూలంగా స్పందించినట్లు కేఏ పాల్ తెలిపారు. గ్రామస్థాయిలో కమిటీలు వేస్తున్నామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ముప్పై లక్షల మంది కమిటీ సభ్యులు ఉన్నారన్నారు.



# అంగన్వాడి అందోళన

కాకినాడ అంగన్వాడీలకు పెండింగ్ ఉన్న రెండు నెలల వేతనాన్ని తక్షణమే చెల్లించాలని, ప్రమోషన్ల విషయంలో రాజకీయ జోక్యాన్ని నివారించి అర్హులకు ప్రమోషన్ ఇవ్వాలని, అంగన్వాడీ యూనియన్ అంతర్గత విషయాల్లో అధికారులు జోక్యాన్ని మానుకోవాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అంగన్వాడీలకు రాష్ట్రంలో అమలు చేయాలని కోరుతూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో కాకినాడ స్త్రీ శిశు సంక్షేమశాఖ (ఎఅఆ ఆఫీస్) జిల్లా కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఐసిడిఎస్ పిడి ప్రవీణ శిబిరానికి విచ్చేసి వినతిపత్రం స్వీకరించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.బేబీరాణి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దడాల పద్మ, ఎరుబండి చంద్రావతి, సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు దువ్వ శేషబాబ్జి, చెక్కలు రాజ్ కుమార్ లు మాట్లాడుతూ, అంగన్వాడి యూనియన్ లో ఎవరు నాయకులుగా ఉండాలో అంగన్వాడీ కార్యకర్తలు తేల్చుకుంటారని, ఇందులో అధికారుల ప్రమేయాన్ని సహించే ప్రసక్తేలేదని హెచ్చరించారు. ట్రేడ్ యూనియన్ చట్ట ప్రకారం ఎన్నుకున్న నాయకత్వంతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు చర్చలు నిరాకరిస్తే అది చట్ట వ్యతిరేకం అవుతుందని తెలియజేశారు. బహుశా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైఖరిని జిల్లా అదుకారులు అనుకరిస్తేగనుక తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. నెలల తరబడి వేతనాలను పెండింగ్లో పెడితే చిరుద్యోగులైన అంగన్వాడీలు ఎలా బ్రతకాలని ప్రశ్నించారు.

## ప్రభుత్వం, ఉద్యోగుల మధ్య మళ్లీ తీవ్ర స్థాయికి చేరుతున్న సమరం

విజయవాడ ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం, ఉద్యోగుల మధ్య సమరం మళ్లీ తీవ్ర స్థాయికి చేరేలా కనిపిస్తోంది. ఇప్పటికే తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాంటూ నెత్తీ నోరు మొత్తుకున్న ఉద్యోగులు.. ఇక తాడోపేడో తేల్చుకుంటామంటున్నారు. ఆదివారం వరకు డెడ్ లైన్ పెట్టి.. తుది ఉ ద్యమ కార్యచరణపై ప్రకటన చేశారు. ప్రభుత్వం చర్చలు జరుపుతూ ఇక సమస్య పరిష్కారం అయినట్లేనని చెబుతున్నా.. అవి కార్యరూపం దాల్చేవరకు వెనక్కి తగ్గేది లేదంటున్నాయి ఉద్యోగ సంఘాలు. తాజాగా ఏపీజేఏసీ అమరావతి ఆధ్వర్యంలో విజయవాడలోని ఏపీ రెవెన్యూ భవన్‌లో ఏపీ ఉ ద్యోగ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి..గత 50రోజులుగా ఉద్యమం చేస్తున్నామని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు . ప్రభుత్వం నిన్నటి వరకు చర్చలు జరపకుండా చివరి నిమిషంలో పిలిచి అనధికారిక చర్చలన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పీఆర్సీ ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వలేదని.. డీఏ, సరెండర్ లీవ్‌లు ఎప్పుడు ఇస్తారో ఇంకా చెప్పలేదన్నారు. ఇవాల్టి నుంచి గ్రామ, వార్డు సచివాలయ సమస్యలపై ధర్నా చేస్తున్నట్లు ప్రకటించిన బొప్పరాజు..ఈనెల 30న తుది కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఏపీ జేఏసీ అమరావతి సభ్య సంఘాలతో పాటు, ఉద్యోగ సంఘాలు, ట్రేడ్ యూనియన్ల రౌండ్‌టేబుల్ భేటీలో పాల్గొ?న్నారు. ఈ సమావేశానికి వచ్చిన పలు ఉద్యోగ సంఘాలు నేతలు సైతం అధికార ప్రభుత్వం.. ఉద్యోగుల పట్ల అనుకూలంగా లేదని విమర్శించారు. ఉద్యోగ సంఘాలను విభజించు-పాలించు విధానాన్ని అవలంభిస్తోందని ఆరోపించారు. చివరికి అన్ని సంఘాలతో కలుపుకుని తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమానికి శ్రీకారం చుట్టడంతో పాటు ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవాలని రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానించింది.

# ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు సాహిత్యాన్ని శాసించిన మహాకవి శ్రీశ్రీ

## -నేడు ఆయన జయంతి



ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు సాహిత్యాన్ని శాసించి, తెలుగు కవిత్వాన్ని మలుపు తిప్పి శ్రీశ్రీగా ఎదిగి, మహాకవిగా గుర్తింపు పొందారు శ్రీరంగం శ్రీనివాసరావు, 1910 ఏప్రిల్ 30న పూడిపెద్ది వెంకటరమణయ్య, అప్పటకొండ దంపతులకు విశాఖపట్నంలో జన్మించాడు. శ్రీరంగం సూర్యనారాయణకు దత్తుడగుట వలన ఈయన ఇంటి పేరు శ్రీరంగం గా మారింది. శ్రీశ్రీ ప్రాథమిక విద్యాభ్యాసం మొత్తం విశాఖపట్నం లో జరిగింది. శ్రీశ్రీ తన రచనా వ్యాసంగాన్ని తన ఏడవ యేటనే ప్రారంభించాడు. తన మొదటి గేయాల పుస్తకం ఎనిమిదవ యేట ప్రచురింపబడింది. 1931లో మద్రాసు యూనివర్సిటీలో బి.ఏ పూర్తి చేశాడు. 1935లో విశాఖలోని మిసెస్ ఎవిఎస్ కాలేజీలో డిమాన్స్ట్రేటరుగా చేరాడు. 1938 లో మద్రాసు ఆంధ్రప్రభలో సబ్ ఎడిటరుగా చేరారు. ఆ తర్వాత ఢిల్లీ ఆకాశవాణిలోను, నిజాం సంస్థానంలోను, ఆంధ్రవాణి పత్రికలోను వివిధ ఉద్యోగాలు చేసారు. 1933 నుంచి 1940 వరకు తాను రాసిన 'గర్జించు రష్యా', 'జగన్నాథ రథ చక్రాలు' వంటి గొప్ప కవితలను సంకలనం చేసి 'మహా ప్రస్థానం' అనే పుస్తకంగా ప్రచురించాడు శ్రీశ్రీ. తెలుగు సాహిత్యపు దశను, దిశను మార్చిన పుస్తకం గా శ్రీశ్రీ మహాప్రస్థానం మిగిలిపోయింది. ఈయన ప్రముఖ హాస్యనటుడు రాజబాబుకు తోడల్లుడు. శ్రీరంగం శ్రీనివాసరావు శ్రీశ్రీగా ప్రసిద్ధుడయ్యాడు. విప్లవ కవిగా, సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించినవాడిగా, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షుడిగా, సినిమా పాటల రచయితగా ఆయన ప్రసిద్ధుడు. శ్రీశ్రీ హేతువాది మరియు నాస్తికుడు. మహాకవిగా శ్రీశ్రీ విస్తృతామోదం పొందాడు. వివిధ దేశాల్లో ఎన్నోమార్లు పర్యటించాడు. ఎన్నో పురస్కారాలు పొందాడు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, మొదటి "రాజా లక్ష్మి ఫౌండేషను" అవార్డు వీటిలో కొన్ని. అభ్యుదయ రచయితల సంఘానికి (అరసం) అధ్యక్షుడిగా పనిచేసాడు. 1970లో అతని షష్టిపూర్తి ఉత్సవం విశాఖపట్నంలో జరిగింది. ఆ సందర్భంగానే అతను అధ్యక్షుడుగా విప్లవ రచయితల సంఘం (విరసం) ఏర్పడింది. కొంతకాలం క్యాన్సరు వ్యాధి కు లోనై 1983 జూన్ 15 న శ్రీశ్రీ మరణించాడు. మహాప్రస్థానం ఆయన రచించిన కావ్యాల్లో ప్రసిద్ధమైనది...

మరో ప్రపంచం,మరో ప్రపంచం,మరో ప్రపంచం పిలిచింది!పదండి ముందుకు,పదండి త్రోసుకు!పోదాం, పోదాం పైపైకి!కదం త్రొక్కుతూ,పదం పాడుతూ,హృదాంతరాళం గర్జిస్తూ-పదండి పోదాం,వినబడలేదామరో ప్రపంచపు జలపాతం?దారిపొడుగునా గుండె నెత్తురులుతర్పణ చేస్తూ పదండి ముందుకు!బాటలు నడచీ,పేటలు కడచీ,కోటలన్నిటిని దాటండి!నదీ నదాలూ,అడవులు, కొండలు,ఎడారులా మన కడ్డంకి?పదండి ముందుకు!పదండి త్రోసుకు!పోదాం, పోదాం, పైపైకి!ఎముకులు క్రుళ్ళిన,వయస్సు మళ్ళినసోమరులారా! చావండి!నెత్తురు మండే,శక్తులు నిండే,సైనికులారా! రారండి!"హరోం! హరోం హర!హర! హర! హర! హర!హరోం హరా!" అని కదలండి!మరో ప్రపంచం,మహా ప్రపంచంధరిత్రినిండా నిండింది!పదండి ముందుకు,పదండి త్రోసుకు!ప్రభంజనంవలె హోరెత్తండీ!భావ వేగమున ప్రసరించండీ!వర్షుకాభ్రముల ప్రళయఘోషవలెపెళ పెళ పెళ పెళ విరుచుకు పడండి!పదండి, పదండి,పదండి ముందుకు!కనబడలేదా మరో ప్రపంచపుకణకణమండే త్రేతాగ్ని?ఎగిరి, ఎగిరి, ఎగిరి పడుతున్న విఎనభై లక్షల మేరువులు!తిరిగి, తిరిగి, తిరిగి సముద్రాల్జలప్రళయ నాట్యం చేస్తున్నవి!సలసలక్రాగే చమురా? కాదిదిఉష్ణరక్త కాసారం!శివసముద్రమూ, నయాగరావలెఉరకండీ! ఉరకండీ ముందుకు!పదండి ముందుకు!పదండి త్రోసుకు!మరో ప్రపంచపు కంచు నగారావిరామమెరుగక మ్రోగింది!త్రాచులవలెనూ,రేచులవలనూ,ధనంజయునిలా సాగండి!కనబడలేదా మరో ప్రపంచపుఅగ్నికిరీటపు ధగధగలు,ఎర్రబావుటా నిగనిగలు,హోమజ్వాలల భుగభుగలు?

# అధికారపక్ష సభ్యుల్లో అసహనం

## వాడి వేడిగా కౌన్సిల్ సమావేశం

నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 29 - విభారె న్యూస్ :- సమస్యల పరిష్కారంలో పురపాలక సంఘం అధికారులు అనుసరిస్తున్న తీరుపై శనివారం ఛైర్ పర్సన్ మహాబున్నిసా అధ్యక్షతనతో కమిషనర్ రవి చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో అధికార పార్టీ సభ్యులు సైతం తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. . కింది స్థాయి అధికారులు ఛైర్ పర్సన్ మాబున్నిసా. కమిషనర్ రవి చంద్రా రెడ్డి చెప్పిన కూడ సమస్యలు పరిష్కారం కావడం లేదని పలువురు కౌన్సిలర్లు ఆరోపించారు. పట్టణంలో కుక్కల నిర్మూలనకు 16 లక్షల యాభై వేల రూపాయలను కుక్కల ఆపరేషన్ కు అమోదించడం జరిగింది . కౌన్సిల్ సమావేశంలో మొత్తం -15 ప్రతి పాదనల అంశాలను ఆమోదించారు.ఎవరి కాళ్ళు పట్టుకుంటే మా వార్డు అభివృద్ధి చెందుతుందో వారి కాళ్ళు పట్టుకొవడానికి సిద్ధంగా ఉన్నానని 25 వార్డు కౌన్సిలర్ కృష్ణ మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. మా వార్డు యందు ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని విమర్శించారు .తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ మాబు వళి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఎవరి చరిత్ర ఎలాంటిదో నంద్యాల పట్టణ ప్రజలకు అందరికీ తెలుసని ఏ పార్టీ అధికారంలో వస్తే ఆ పార్టీలో జంప్ అయ్యేదేవరో అందరికీ తెలుసని ఒకరిపై ఒకరు విమర్శించుకున్న తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ మాబువలి, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్, వైస్ చైర్మన్ పాంషావలి. మా వార్డు లో నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. 27 వార్డు వైయస్ ఆర్ సీపీ కౌన్సిలర్ శోభ మాట్లాడుతూ కోటి యాభై లక్షల తో కొత్త మోటార్ల బిగించి నంద్యాల నీటి సమస్య లేకుండా చేసిన ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలిపారు . ఇండిపెండెంట్ అభ్యర్థి ఖండే శ్యామ్ సుందర్ లాల్ మాట్లాడుతూ మా వార్డు యందు ఎందుకు కాంట్రాక్టర్లు రావడం లేదన్నారు . మిగతా వార్డు లో కాంట్రాక్టర్లు పని చేస్తు న్న మా వార్డు లో ఎందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ..ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ ఎమ్ ఈఈ రమణ మూర్తి. టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహా మూర్తి. ఆర్ ఓ వర ప్రసాద్. డీఈలు జయ భారత్ రెడ్డి. శ్రీనివాసులు రెడ్డి. మదు కుమార్. తదితరులు పాల్గొన్నారు.





# మెగా పీపుల్స్ సర్వే ఫలితాల్లో. నంద్యాల . పార్లమెంటు సెగ్మెంట్లో ప్రథమ స్థానం, అసెంబ్లీలో 9వ స్థానం



నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 29 విభారె న్యూస్ :-రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ పార్టీ చేపట్టిన మెగా పీపుల్స్ ఫలితాలను నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇస్సాక్ భాష, మార్కె ఫెడ్ ఛైర్మన్ పి పి నాగిరెడ్డి, మున్సిపల్ ఛైర్ పర్సన్ మాబన్నీసా,కన్వీనర్లు రాజశేఖర్ రెడ్డి, బసవేశ్వర్ రెడ్డిలు విడుదల చేశారు. ఏప్రిల్ ఏడవ తేదీ నుండి 29వ తేదీ వరకు వైయస్సార్ పార్టీకి చెందిన గృహసారథులు ఒక సైన్యంలా చేపట్టిన మెగా పీపుల్స్ సర్వేలో రాష్ట్ర వ్యాప్తంగా 1 కోటి 45 లక్షల కుటుంబాలు పాల్గొనగా అందులో జగనన్న ప్రభుత్వానికి మద్దతుగా ఒక 1కోటి19 వేలకు పైగా మద్దతు తెలియజేస్తూ మిస్డ్ కాల్స్ చేయడం జరిగిందని వెల్లడించారు. పార్లమెంట్ సెగ్మెంట్లలో నంద్యాలకు ప్రథమ స్థానం రాగా అసెంబ్లీ స్థాయిలో నంద్యాల నియోజకవర్గానికి 9వ స్థానం లభించింది అని తెలిపారు. ప్రజలు వారికోసం, వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం, జగనన్నను విశ్వసిస్తున్నామని సర్వేలో వారి స్పందన తెలియజేయడం జరిగిందన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మెగా పీపుల్స్ సర్వే వివరాలను తెలియజేశారు.విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో వైఎస్ఆర్సిపి క్యాడర్ నిబద్ధతగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా మెగా పీపుల్స్ సర్వేను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇలాంటి సర్వే దేశంలో ఏ రాజకీయ పార్టీ చేపట్టలేదని,శ్రీ అతిపెద్ద పబ్లిక్ సర్వేగా జగనన్నే మా భవిష్యత్తు సర్వే నిలిచిందన్నారు. కుల, వర్గ, రాజకీయాలకు అతీతంగా సమాజంలో అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా భారీ స్థాయిలో పాల్గొన్నారని, సర్వే కు అపూర్వ స్పందన వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రజలు వారి భవిషత్తు కోసం జగనన్నను మత్రమే విశ్వసిస్తున్నామని చెప్పడానికి ఇదే సాక్ష్యం అన్నారు. ఎక్కడికి వెళ్లినా, ఏ గడపకు వెళ్లినా మా నమ్మకం నీవే జగనన్న అనే నినాదం మారుమోగుతుందని పేర్కొన్నారు. జగనన్న ప్రభుత్వం అవినీతి రహిత, మధ్యవర్తులు లేని సంక్షేమ, అభివృద్ధి అందిస్తున్న ప్రభుత్వమని అందరూ నమ్ముతున్నారన్నారు. దీనికి కారణం సీఎం జగనన్న ప్రవేశపెట్టిన అనేక సంస్కరణలన్నారు. ఈ ఫలితమే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి వైఎస్ఆర్సిపి ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని, జగన్ అనే మా భవిష్యత్తు మెగా పీపుల్ సర్వే ఫలితాలు వైఎస్ఆర్సిపి ప్రభుత్వ నిబద్ధతకు తార్కానమన్నారు. ప్రజల నుండి వచ్చిన మద్దతు, సీఎం జగన్మోహన్ రెడ్డి నాయకత్వం , పరిపాలనపై విశ్వసనీయతకు రుజువుగా నిలిచాని నమ్ముతున్నామని తెలిపారు. ఈ మెగా పీపుల్ సర్వే తో ప్రతిపక్షాలకు షాక్ కొట్టినట్లు అయిందని, ప్రతి పక్షాలు తమ కంచుకోటలని భావించిన ప్రాంతాల్లో కూడా ప్రజలు పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్సిపి కి మద్దతుగా నిలిచారన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పై రాష్ట్ర ప్రజలు తమకున్న నమ్మకాన్ని స్వచ్ఛందంగా తెలియజేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అలాగే సాహసోపేతమైన, ప్రతిష్టాత్మకమైన ఈ సర్వేలో పాల్గొన్న పార్టీ క్యాడర్, గృహసారథులు, కన్వీనర్లు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలు ఇచ్చిన మద్దతు, ప్రభుత్వంపై ఉన్న విశ్వాసం మరింత బలపడేలా అదే ఉత్సాహం, విశ్వాసంతో సుపరిపాలన కొనసాగిస్తామని హామీ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు సలమల్లా, వైఎస్ఆర్సిపి నాయకుడు నందం బాబురావు, వైఎస్ఆర్సిపి నాయకులు,, గృహ సారధులు కన్వీనర్లు పాల్గొన్నారు.

# మేడేని జయప్రదం చేయండి

## ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునియప్ప పిలుపునిచ్చారు

కర్నూలు, ఏప్రిల్29 విభారె న్యూస్ : కర్నూలు జిల్లా వ్యాప్తంగా మేడేని జయప్రదం చేయాలని వాడవాడల జెండాలను ఎగరవేయాలని కర్నూలు నగరంలో స్థానిక అశోక్ నగర్ స్టాండ్ నందు సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునియప్ప సీనియర్ కామ్రేడ్ మనోహర్ మాణిక్యం నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ నగర అధ్యక్షులు వెంకటేష్ పాల్గొన్నారు ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేని జిల్లావ్యాప్తంగా వాడవాడల ఘనంగా నిర్వహించాలని మునియప్ప పిలుపునిచ్చారు 8 గంటల పని దినాల కోసం చికాగో నగరంలో ఉ వ్వెత్తున సాగిన ఉద్యమ ఫలితంగా ఉద్భవించినది మే దినోత్సవ ఎర్రజెండా అండగా కార్మిక శ్రమ దోపిడి పై సమర శంఖం పూజించిన కార్మిక వర్గం సాధించుకున్నటువంటి ఎనిమిది గంటల పని దినాలు సాధించుకున్నదిని వారు తెలియజేశారు కార్మిక పోరాట ఫలితంగా అనేక కార్మిక చట్టాలు సాధించుకున్నారన్నారు ప్రపంచీకరణ విధానాల ఫలితంగా కార్మికులు సాధించుకున్న హక్కులు అమలకు నోచుకోవడం లేదన్నారు సామ్రాజ్యవాదం పెట్టుబడిదారితనం ప్రైవేటీకరణ విధానాలు వల్ల శ్రమ దోపిడీ రోజురోజుకు ఇంకా కొనసాగుతుంది కేంద్రంలో నరేంద్ర మోడీ



రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక హార్మిక హక్కులను కాలరాయడానికి నిరంకుశ ప్రయత్నాలు జరుగుతున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మికులు సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలను నాలుగు కోళ్లుగా విభజించి కార్మికులకు ద్రోహం చేసిందని ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులు సంఘటితమై కార్మిక చట్టాల ఉల్లంఘనకు ప్రజలపై పెను బారాలను సిద్ధమవుతున్న ప్రస్తుత తరుణంలో కార్మిక వర్గం ఏకమై మరింత పోరాటాలు సిద్ధం కావాలని 1886లో ఆరంభమైన కార్మిక చైతన్యం ఈ 137 వ మేడేని పురస్కరించుకొని మరింత చైతన్యవంతం కావాలని కార్మికుల సాధనకు ఐక్యతతో మరిన్ని ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు.

# హజ్ యాత్రికులకు ప్రత్యేక శిక్షణ

## ఇంతియాజ్ అహ్మద్. ఎమ్మెల్సీ ఇసాక్ బాష

నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 29 విభారె న్యూస్ :- హజ్ యాత్రికులకు నేషనల్ పీజీ కళాశాలలో అన్ని సౌకర్యాలతో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నేషనల్ కళాశాల అధినేత ఇంతియాజ్ అహ్మద్. ఎమ్మెల్సీ ఇసాక్ భాష తెలిపారు. నంద్యాల జిల్లా ఉమ్మడి కర్నూలు జిల్లా హజ్ యాత్రికులకు ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్న నేషనల్ విద్యాసంస్థల ఈ సంవత్సరం హజ్ యాత్రకు వెళ్లే భక్తులకు ప్రత్యేక శిక్షణ తరగతులను అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేసి నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎస్ ఇంతియాజ్ అహ్మద్ చేతుల మీదుగా హజ్ యాత్రికుల శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతుల్లో హజ్ యాత్రికులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రత్యేక నియమా నిబంధనలు హజ్ యాత్రికులకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ఇషాక్ భాష హాజరై తన అనుభవాలను హజాత్రికులతో పంచుకున్నారు. అనంతరం నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎస్ ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా విజయవాడ గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి హజ్ యాత్రకు వెళ్లెందుకు అవకాశం రావడం సంతోషకరమైన విషయమన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం హజ్ యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని కోరుతూ నంద్యాల ప్రాంతం నుండి హజ్ యాత్రకు వెళ్లే భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ ఇషాక్ భాషను ప్రత్యేకంగా కోరారు. అలాగే రాష్ట్ర నుండి హజ్ యాత్రకు వెళ్లే భక్తులందరికీ ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ ఇషాక్ భాష మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం హజ్ యాత్రకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తూ గతంలో కేంద్ర ప్రభుత్వం 300 మందికి ఒక వాలంటీర్ ను నియమించేదని ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 150 మంది హజ్ యాత్రికులకు ఒక వాళ్లంటేను నియమిస్తూ వారికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించారని ఆయన అన్నారు. అనంతరం నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎస్ ఇంతియాజ్ అహ్మద్, ఎమ్మెల్సీ ఇషాక్ భాషకు మరియు మౌలానా అబ్దుల్ మజీద్ సాహెబ్, శాలువతో సత్కరించారు ఈ కార్యక్రమానికి హాఫీజ్ అబ్దుల్ సలాం సాహెబ్, నేషనల్ విద్యాసంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్రభాస్ రొమాంటిక్ మోడ్

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరో గా మారుతి దర్శకత్వంలో మూవీ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. రాజా డీలక్స్ వర్కింగ్ టైటిల్ తో ఈ మూవీ సిద్ధం అవుతోంది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఈ మూవీ ఉంది. హర్రర్ థ్రిల్లర్ జోనర్ లో రాబోతోన్న ఈ సినిమాలో సంజయ్ దత్ ప్రభాస్ కి తాతగా కనిపిస్తున్నాడనే టాక్ వినిపిస్తోంది.అలాగే సత్యరాజ్ డార్లింగ్ తండ్రిగా కనిపిస్తారంట. ఇదిలా ఉంటే ఈ మూవీలో మాళవిక మోహనన్ నిధి అగర్వాల్



హీరోయిన్స్ గా నటిస్తున్నారు. మెయిన్ హీరోయిన్ గా మాళవిక మోహనన్ కనిపిస్తుందట. ఆమెతో ప్రభాస్ కి మంచి లవ్ ట్రాక్ కూడా ఉంటుందంట. ఇక మూవీలో వారిద్దరి రొమాంటిక్ లవ్ ఎపిసోడ్స్ హైలైట్ గా ఉంటాయంట.లవ్ ట్రాక్ రొమాంటిక్ గా ప్రేక్షకులకి ఎంగేజ్ చేస్తూనే కావాల్సినంత ఫన్ కూడా క్రియేట్ చేస్తుందంట. మాళవిక మోహనన్ కూడా ఇప్పటికే రాజా డీలక్స్ మూవీలో తాను మెయిన్ హీరోయిన్ గానే నటిస్తున్న అని చెప్పారు. ఇక మూవీలో ప్రభాస్ కూడా చాలా హ్యాండ్ సమ్ లుక్ లో కనిపిస్తాడంట. అతని ఆన్ స్క్రీన్ ప్రెజెన్స్ వీలైనంత ఫ్రెష్ గాకొత్తగా ఉండేలా మారుతి క్యారెక్టరైజేషన్ రాసుకున్నారంట.ఈ నేపథ్యంలో ఈ మూవీ కచ్చితంగా డార్లింగ్ ఫ్యాన్స్ తో పాటు ప్రతి ఒక్కరికి ఆకట్టుకుంటుంది అనే మాట వినిపిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ 25 శాతం షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. ఇక వచ్చే ఏడాది వేసవికి రిలీజ్ చేసే విధంగా మారుతి ప్లాన్ చేసుకుంటున్నట్లు టాక్. గ్రాఫిక్స్ కి సినిమాలో చాలా ప్రాధాన్యత ఉంటుందనే మాట వినిపిస్తోంది.ప్రభాస్ రెమ్యునరేషన్ కాకుండా ప్రాఫిట్ షేరింగ్ తో మూవీ చేస్తున్నారు. దీంతో ఈ సినిమాని 100 కోట్ల బడ్జెట్ తోనే పూర్తి చేసే ప్రయత్నం నిర్మాతలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం ప్రభాస్ సలార్ మూవీ షూటింగ్ లో ఉన్నారు. ఈ సినిమా ఫైనల్ షెడ్యూల్ షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది.

# ఏడేళ్ల క్రితమే ఊర్వశితో అఖిల్.. పిక్ వైరల్



అక్కినేని హీరో అఖిల్ నటించిన ఏజెంట్ సినిమా ఈ రోజు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌతెలా ఐటెం సాంగ్ లో మెరిసింది. వైల్డ్ సాలా అంటూ సాంగ్ వీడియోని ఇటీవల విడుదల చేయగా అభిమానులకు విపరీతంగా నచ్చేసింది. సినిమాలోనూ ఈ పాట హైలెట్ గా ఉందనే కామెంట్స్ ఎక్కువగా వినపడుతున్నాయి. సినిమా కూడా పాజిటివ్ టాక్ తో దూసుకుపోతుంది.కాగా ఐటెం పాటలో అఖిల్ సరసన ఊర్వశి చాలా అందంగా కనిపించింది. అయితే వీరిద్దరి ఈ సినిమాతో కాదు ఏడేళ్ల క్రితమే స్నేహం ఉందని తాజాగా తెలిసింది. అఖిల్ బాలీవుడ్ హీరోయిన్స్ తో ఉన్న త్రో బ్యాక్ పిక్ ఒకటి వైరల్ అవుతుంది. ఆ ఫోటోలో అఖిల్ పక్కన ఊర్వశి రౌతెలా శ్రద్ధా కపూర్ ఉన్నారు. ఒక నైట్ పార్టీలో వీరందరూ కలిసినట్లుగా కనపడుతుంది.హీరోయిన్ ఊర్వశి రౌతెలా ఈ ఫోటోని తన ఇంస్టాగ్రామ్ లో షేర్ చేశారు. ఏడేళ్ల క్రితం మేము ఇలా కలిశామంటూ ఆ ఫోటోకి కామెంట్ పెట్టారు. దీంతో వీరికి ఎప్పటి నుంచో స్నేహం ఉందనే విషయం తెలుస్తోంది. అందుకే ఇటీవల ఓ వివాదంలో అఖిల్ పేరును తీసుకువచ్చినా ఊర్వశి మద్దతుగా నిలిచారు అనే భావన కలుగుతోంది.ఇదిలా ఉండగా అఖిల్ ఊర్వశి వైల్డ్ సాలా అనే ఐటెం సాంగ్ లో కలిసి ఆడిపాడారు. ఈ సాంగ్ షూటింగ్ అఖిల్ ఊర్వశి పాత్ర అసభ్యంగా ప్రవర్తించాడంటూ వివాదాస్పద ఫిల్మ్ క్రిటిక్ ఉమర్ సంధు ట్వీట్ చేశారు. దీని పై ఫైర్ అయిన ఊర్వశి అతని మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటానంటూ ట్వీట్ చేశారు.ఊర్వశి రౌతెలా ఈ ఏడాది చిరంజీవికి జంటగా ఒక సాంగ్ చేశారు. వాల్తేరు వీరయ్య మూవీలో 'బాస్ పార్టీ' సాంగ్ లో ఆమె ఆడిపాడారు. వాల్తేరు వీరయ్య బ్లాక్ బస్టర్ హిట్ కాగా... బాస్ పార్టీ సాంగ్ హైలెట్ అయ్యింది. అలాగే నెక్స్ట్ రామ్ పోతినేని-బోయపాటి మూవీలో ఊర్వశి కనిపించనున్నారు.

# ఎస్సీ నెంబర్ 2 హాస్టల్లో కొనసాగించాలి ఏఐఎస్ఎఫ్ డిమాండ్.

## - ఏఐఎస్ఎఫ్ హాస్టల్ వార్డెన్ ను ఎస్ డబ్ల్యు ఓ ని సస్పెండ్ చేయాలిలి ఏఐఎస్ఎఫ్




కర్నూలు, ఏప్రిల్ 29 విభారె న్యూస్ : కర్నూల్ నగరంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఎస్సీ నెంబర్ 2 జూనియర్ కళాశాల హాస్టల్ ను కొనసాగించాలని ఏఐఎస్ఎఫ్ కర్నూల్ నగర సమితి ఆధ్వర్యంలో బిర్లా గేట్లోని ఎస్సీ సంక్షేమ భవనం ముందు ధర్నా నిర్వహించారు ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి .సోమన్న నగర కార్యదర్శిమునిస్వామి మాట్లాడుతూ ఎస్సీ నెంబర్ టు హాస్టల్ గత ఆరు సంవత్సరాలుగా కర్నూల్ నగరంలో రైల్వే స్టేషన్ సమీపంలో జూనియర్ హాస్టల్ గా ఉందని ఇప్పుడు అక్కడున్నటువంటి హాస్టల్ వార్డెన్ సరిగా పట్టించుకోకపోగా విద్యార్థులను కూడా తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం దారుణమని అదే విధంగా ఆ హాస్టల్ నుంచి ఇప్పటికే సుదూరమైన కూడా బీ.కాంప్ లోని గవర్నమెంట్ జూనియర్ కళాశాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు విద్యార్థులు చార్జీలు పెట్టుకొని మరీ వస్తూ ఉన్నారని కానీ ఇప్పుడు హాస్టల్ ని ఖాళీ చేపించి కళాశాలలకు ఇంకా దూరమయ్యే చోటు కొత్త బస్టాండ్ దగ్గర మార్కెట్ సమీపంలో ఉన్న ఎలాంటి మౌలిక వసతులు లేని ఒక భవనంలో విద్యార్థులని ఉంచి విద్యార్థులను ఇబ్బందులు గురి చేయటానికి హాస్టల్ వార్డెన్ ఎస్ డబ్ల్యూ ఓ చూస్తూ ఉన్నారని అదేవిధంగా విద్యార్థులకు కూడా ఎటువంటి మెనూ పాటించకుండా ఇప్పటివరకు హాస్టల్ ని నడుపుతూ విద్యార్థులని తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఇదేందని ప్రశ్నిస్తే ఎస్ డబ్ల్యూ ఓ గారు కూడా విద్యార్థుల తోటి మీకు వచ్చే దానికి ఇంతకంటే ఏమి ఎక్కువ పెడతారు అసలు గవర్నమెంట్ ఇచ్చేటువంటి డబ్బుతో ఒక పూట భోజనం కూడా రాదు అలాంటిది మేము మీకు మూడు పూటలా పెడతా ఉన్నామంటూ విద్యార్థులను దారుణంగా మాట్లాడడం చాలా విడ్డూరమైనటువంటి విషయమని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నటువంటి ఎస్సీ హాస్టల్ వార్డెన్ వెంకట రెడ్డి గారిని అదేవిధంగా వార్డెన్ కు వత్తాసు పలుకుతూ విద్యార్థులను అవమానకరంగా మాట్లాడుతూ గవర్నమెంట్ నిధులు వచ్చే దాంతో మేము పెట్టలేమని చెప్తూ తింటే తినండి లేకపోతే వెళ్లిపోండి అనే చందంగా మాట్లాడుతున్నటువంటి ఎస్ డబ్ల్యూ ఓ




మద్దిలేటి గారిని తక్షణమే సస్పెండ్ చేయాలని అదేవిధంగా ఇంకా డిగ్రీ పరీక్షలు అయిపోక ముందుకే హాస్టల్ ని మూసివేస్తామని చెప్పి అందరూ కాళీ చేయాలని చెప్పి విద్యార్థులను ఒత్తిడి చేస్తున్నటువంటి ఈ ఇద్దరిని కూడా సస్పెండ్ చేయాలని అదే విధంగా డిగ్రీ పరీక్షలు అయిపోయేంతవరకు హాస్టల్ ను అదే చోట కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రస్తుతం ఉన్నటువంటి భవనంలో హాస్టల్ కొనసాగించలేని పరిస్థితులలో కళాశాలలకు దగ్గర అయ్యేటువంటి చోటు చూసి హాస్టల్ ను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు ఇప్పటికే దూరమైన కూడా విద్యార్థులు డబ్బులు పెట్టుకొని మరీ కళాశాలకు వస్తూ ఉన్నారని ఇంకా సుదూర ప్రాంతమైనటువంటి మార్కెట్ దగ్గర వార్డెన్ గారి ఇంటికి దగ్గరవుతుందనే విధంగా కళాశాల హాస్టల్ ను ఏర్పాటు చేసుకోవాలని చూస్తున్నాడని అలా చేస్తే రోజుకు ఒక్క విద్యార్థి 60 రూపాయల ఛార్జ్ పెట్టుకునే పరిస్థితి వస్తూ ఉందని దీంతో విద్యార్థులు చాలామంది ఇబ్బందులు ఎదుర్కొంటారని నిరుపేద కుటుంబాలలో ఉన్నటువంటి విద్యార్థులు కాబట్టే హాస్టల్లో ఉండి చదువుకుంటున్నారని ఇలా సుదూర ప్రాంతం నుంచి చార్జీలు పెట్టుకొని తిరగాలంటే విద్యార్థులు చదువుకునే చదువుకి దూరం అయ్యే అవకాశం ఉందని అందుకోసమే అదే చోట కొనసాగించాలని లేదా కళాశాలలకు దగ్గరగా ఉన్నచోట కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో విద్యార్థులు అందర్నీ కలుపుకొని సంక్షేమ భవన్ ముట్టడిస్తామని లేదా కలెక్టర్ కూడా కలుస్తామని వారు హెచ్చరించారు ఉదయం నుంచి మూడు వరకు చూసినా కూడా సంక్షేమ శాఖ అధికారి రాకపోవడంతో ధర్నా అనంతరం ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి గారి తలుపులకు వినతి పత్రం అందజేసి వారు నిరసన వ్యక్తం చేశారు ఈ ధర్నా కార్యక్రమంలో దస్తగిరి .లింగమూర్తి. చరణ్ .శశి .రాకేష్. ఉదయ్. నాగేష్ మహేష్ భాస్కర్ అదేవిధంగా హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**